




# భీమిలి డైట్ సమాచార స్రవంతి

సంపుటి 1 | మార్చి 2023 | సంచిక 8



ఢిల్లీ విద్యా శాఖకు చెందిన మెంటర్ టీచర్లు, డైట్, ఎస్సియార్టీ అధికారుల భీమిలి డైట్ సందర్శన






బీచ్ క్లీనింగ్













**District Institute of Education and Training**
**Bheemunipatnam, Visakhapatnam district.**

## Bheemili DIET Samachara Sravanthi Monthly News Letter


### Editorial Board

Chief Editor
Sri. U. Manikyam Naidu,
Principal

Editor & Making
Sri. Ravi Gotteti,
Lecturer in ICT & Phil.

**Members**

Sri. L. Sudhakar,
Lecturer

Sri. G.G.S. Nageswar Rao,
Lecturer

Smt. J. Madhavi,
Lecturer

Kum. P. Meghana,
Student Teacher
Mr. P. Vishnu Vardhan,
Student Teacher
Kum. Chandrika,
Student Teacher
Kum. B. Pavani,
Student Teacher
Mr. P. Ananda Rao,
Student Teacher

Photographers:

Mr. V. Satwik,
Student Teacher
Kum. M. Mahalakshmi
Student Teacher


## Principal's Message

I feel very happy to meet you all again with another edition of E magazine of D.I.E.T., Bheemunipatnam. Though the month February 2023 is comparatively shorter than any other month so far, but activities wise it is not at all shorter and inferior. The D.I.E.T is very busy as usual in this month also. The first week is started with sensitizing the teachers on L.I.P.A live Youtube session is organized and cleared many queries through Phone in Live of the teachers of Visakhapatnam & Anakapalli districts followed by the school visits as teams like ZPHS, Chandrampalem along with RJDSE madam. The faculty has visited many schools in connection with the implementation of L.I.P., TaRL, Teach Tool, utilization of BYJU's tabs, Conduction of Formative Assessments, Valuation of Papers, Online entry of marks by the teachers etc. The DIET faculty has completed their NISHTHA 4.0 course 3 of ECCE. The second week of February is devoted to the State team visits L.I.P implementation in schools. The third week of February witnessed the visits of Delhi SCERT team headed by Sri K.Ram Kishore, Principal, D.I.E.T, Dhariyagunz and coordinated by Dr. M.V.K.N.V. Prasad, S.A. (English), Z.P.H.S. Pinamadaka of Parawada Mandal. . 26 members including DIET faculty, Teachers who are working as Resource Persons in the state of Delhi have visited the schools in Visakhapatnam district, Anakapalli district and in A.S.R. district covering Government schools, KGBVs etc. They have observed various interventions of Govt. of A.P. in School Education department. The Delhi team exchanged their views



and shared their experiences of their visit with the DIET faculty and the teacher trainees. Smt. M.Jyothikumari madam, RJDSE, Visakhapatnam & Smt. L.Chandrakala, D.E.O., Visakhapatnam along with the A.P.C., Samagra, Sri B.Srinivasa Rao have accompanied the team to DIET and KGBV in Bheemunipatnam on the auspicious day of MAHASHIVARATHRI. International Mother tongue day is celebrated with great admiration. Various cultural and literary activities are conducted on this occasion. The Last week of February also is very hectic with the participation of DIET staff and students in the Beach cleaning of SAGAR NAGAR beach on 26$^{th}$. The National Science Day witnessed state shows, Science exhibits, Cultural events by the students of DIET. The local school students are invited for the science exhibition. Smt. J. Madhavi has organized the Programme of PARIKSHA PARV in many schools of Visakhapatnam Anakapalli & A.S.R. districts in collaboration with the State Child Rights Protection cell in February 2023. The DIET faculty Sri. Gotteti Ravi and Sri. C.A. Somayajulu have accompanied the RJDSE madam in school visits of Rampachodavaram division of A.S.R. district for 2 days. The DIET faculty has started offering guidance to SSC appearing students under Target Oriented Preparation in the district in the last week of February.

*.......U. Manikyam Naidu*

లోపలి పేజీలలో.......


| | |
|---|---|
| ప్రిన్సిపాల్ సందేశం | 1 |
| సంపాదకీయం | 2 |
| పిల్లకు ఏది నేర్పించాలి? | 3 |
| L.I.P. పై ప్రత్యేక శిక్షణ | 4 |
| Role of ICT in T.E. | 5 |
| ఏకాంతం -కథ | 6 |
| ప్రపంచ అటవీ దినోత్సవం | 7 |
| అమరవీరుల దినోత్సవం | 8 |
| ప్రపంచ పిచుకల దినోత్సవం | 9 |
| సామాజిక న్యాయ దినోత్సవం | 10 |
| పై – దినోత్సవం | 11 |
| డైట్ సుందరీకరణ | 12 |
| డైట్ లో మాతృభాషా దినోత్సవం | 13 |
| కవితలు-గీతాలు | 14 |
| ప్రపంచ జల దినోత్సవం | 15 |
| సర్వ పాత్రలో ఉపాధ్యాయుడు | 16 |
| Happy women's Day | 17 |
| L.I.P. State Observations | 18 |
| ఆంధ్ర యూనివర్సిటీ I.I.M. లో...... | 20 |
| Fable: Donkey & Tiger | 20 |
| పరీక్ష పర్వ్ | 21 |
| Role of Teacher...... | 24 |
| పుస్తక పరిచయం | 24 |
| Beach Cleaning | 25 |
| Science Day Celebrations | 25 |
| SCERT Delhi Team Visit | 26 |
| Press Clips | 27 |
| పాఠశాలల పరిశీలనలు | 28 |


## సంపాదకీయం

సాధారణంగా మార్చి నెల అనగానే ప్రకృతి ప్రేమికులకు పర్యావరణ పరిరక్షకు ఎంతో ఆసక్తిదాయకంగా సమాజాన్ని ప్రేరేపించే విధంగా పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్ధపడుతూ ఉంటారు. అలానే ప్రభుత్వాలు అధికార, అనధికార సంస్థలు మొక్కలు నాటడం, బీచ్ క్లీనింగ్, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు కూడా చేస్తూ ఉంటాయి.

ముఖ్యంగా ప్రకృతి ప్రేమికులు వరల్డ్ వైల్డ్ లైఫ్ డే, ప్రపంచ పిచ్చుకల దినోత్సవం, అటవీ దినోత్సవం, ప్రపంచ జల దినోత్సవం మొదలగు వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రకృతిని కాపాడే కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. నిజంగా ఇది ప్రతి మానవుని కర్తవ్యం. నేటికీ ప్రపంచంలో అనేక జంతు, జీవజాలం అంతరించిపోవడాన్ని మనం చూస్తున్నాం. అందుకే ఈ సంవత్సరం 'వన్యప్రాణుల సంరక్షణ కోసం మన భాగస్వామ్యాలు' అనే థీమ్ గా తీసుకోని పనిచేయాలని ఐక్యరాజ్యసమితి సూచిస్తుంది.

మానవ ప్రేరేపిత కార్యకలాపాల వల్ల సామాజిక, పర్యావరణ, ప్రతికూల ప్రభావాలతో జరిగే ప్రాణులు, జాతుల తగ్గింపుకు వ్యతిరేకంగా పోరాడవలసిన సమయం వచ్చింది. మానవ మనుగడ కోసం చేస్తున్న మానవ ప్రేరిపిత విధ్వంసం అనేక అరుదైన జాతుల అంతరించడానికి కారణం అవుతుంది.

ప్రపంచ పిచ్చుకల దినోత్సవం గురించి, ప్రపంచ జల దినోత్సవం గురించి, ఈ సంచికలో వ్యాసాలు ఉన్నాయి. ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి ప్రకృతిపై అవగాహన కలిగి ఉండి వనరులను పరిరక్షించుకుంటూ జీవ వైవిధ్యాన్ని కాపాడుతూ మానవ మునగడకు దోహదపడే వారిగా తయారు కావాలి. ఇందు కోసం విద్యాసంస్థలు బృహత్తరమైన బాధ్యతలు నెరవేర్చవలసి ఉంది. పాఠశాలల్లో ప్లాస్టిక్ నిషేధించడం, సంస్థ పరిసరాలలోని వృక్షాలను, వాటిపై బ్రతికే పక్షులను, జీవజాలాన్ని పరిరక్షించడం బాధ్యతగా చేపట్టాలి. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పక్షులకు నీటి సౌకర్యం కల్పించే స్థానంగా బడులు ఉండాలి. ఇదే స్ఫూర్తిని విద్యార్థులు తమ ఇళ్ళలో కూడా కొనసాగించే విధంగా చేయాలి. మన భూగోళాన్ని మనం తప్ప వేరే ఎవరు కాపాడగలరు ?

ఇక మార్చి నెల అంటే పరిక్షలు కోసం సిద్ధపడే సమయం. గత రెండు సంవత్సరాలుగా కోవిడ్ విలయంలో చాలామట్టుకు అభ్యాసానికి దూరమైన విద్యార్థులు ఈసారి పూర్తి స్థాయిలో పబ్లిక్ పరిక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకోసం పరిక్షలు అంటే భయం కాకుండా ఒక పండుగలా, విజయం లా ఉండాలని ఉండాలని ప్రభుత్వం 'పరీక్షాపర్వ్' కర్యాక్రమం నిర్వహించింది. విశాఖ జిల్లా వ్యాప్తంగా డైట్ అధ్వార్యంలో అనెక్ స్కూల్స్ లో నిర్వహించడం జరిగింది. పిల్లలు ఒత్తిడికి లోనుకాకుండా, తాము నేర్చుకున్న అంశాలు ప్రదర్శన గానే పరిక్షలు ఉండాలి. సంవత్సరం అంతా నేర్చుకున్న సబ్జెక్టు తను స్వంతం చేసుకున్నట్లయితే ప్రతి ప్రశ్నకు సమాధానం తన వద్ద ఉంటుంది. ఉపాధ్యాయులు కూడా పిల్లల్నుఆ రకంగా తయారీ చేయాలి.,.

...రవి గొట్టేటి, ఎడిటర్.

# పిల్లలకు ఏది నేర్పించాలి?

మన సమాజంలో ఎక్కువగా రెండు తరాలకు చెందిన ప్రజలు ఉంటారు. ఒక తరం వారు ఒకలా ఆలోచిస్తే, మరో తరం మరో విధంగా ఆలోచిస్తుంది. తమ మాట అందరూ వినాలని ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు. దీంతో తరాల మధ్య అభిప్రాయబేధాలు నానాటికీ పెరిగిపోతున్నాయి.



ఈ ధోరణి ఇంతకుముందు కాలంలోనూ ఉండేది. కానీ ఈ మధ్య మరీ ఎక్కువయింది. తమ పిల్లలకు ఏది నేర్పించాలో తెలియక, బేధాభిప్రాయాలను ఎలా తగ్గించాలో అర్థంకాక తల్లితండ్రులు అయోమయంలో ఉంటున్నారు. కాలక్రమేణా ఎన్నో మార్పులు వస్తూ ఉంటాయి. ఆచారాలూ, సంప్రదాయాలూ మారుతూ ఉంటాయి. మనం పిల్లలకు గౌరవ మర్యాదలు నేర్పిస్తాం. ఎవరైనా ఏదైనా ఇస్తే 'థ్యాంక్స్' చెప్పమంటాం. మంచీ, మర్యాదా తప్పకుండా నేర్పాల్సిందే. కానీ పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. అంతేకాని బలవంతంగా ఏదీ బోధించలేం.



ప్రపంచంలో ఎన్నో మంచి విషయాలు జరుగుతున్నాయి. పూర్వం నార్వేలో విద్యావిధానం తక్కువ స్థాయిలో ఉండేది. దాన్ని మెరుగుపరచడం కోసం... ముందుగా వాళ్ళు హోంవర్క్ తీసేశారు. ఉదయం బడికి వచ్చే పిల్లలకు చదువు మీద శ్రద్ధ ఉండడం లేదు. తరగతి గదిలో ఉన్నా.. 'ఎప్పుడెప్పుడు బయటకు వెళ్ళి ఆడుకుంటామా?' అనేదే ధ్యాస. ఇది గమనించి... కేవలం రెండు గంటలు మాత్రమే చదువుకు కేటాయించారు. మిగిలిన సమయమంతా ఆడుకోవచ్చు. ఈ మార్పు వల్ల జరిగిందేమిటంటే... పిల్లలు రోజంతా బయట ఆడుకొనేవారు. క్లాసులోకి వచ్చాక... చదువు మీద పూర్తి శ్రద్ధ పెట్టడం మొదలెట్టారు. తద్వారా నార్వేలో విద్యా విధానం ఎంతో పురోగతి సాధించింది. ఒకప్పుడు ఆరో స్థానంలో ఉన్న ఆ దేశం ఇప్పుడు మొదటి స్థానాన్ని చేరుకుంది. మన సమాజం ఈ పద్ధతిని అనుసరించగలుగుతుందా? ఆధునికమైన ఏయే పద్ధతులు సఫలమయ్యాయో, ఏవి అందరికీ ప్రయోజనకరంగా ఉంటాయో... వాటిని అవలంబించడం కోసం మనమంతా ఏకం కావాలి. తద్వారా ఒక నూతన శకానికి నాంది పలకాలి. అందులో ప్రతి ఒక్కరూ సఫలీకృతులు కావాలి.

ఈనాటి యువతరాన్ని గమనిస్తే.. ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బెలూన్‌లో గాలిని అలాగే ఊదుతూ పోతే ఏమవుతుంది? ఏదో ఒక క్షణంలో పేలిపోతుంది. అలాగే పిల్లల్ని 'నువ్వు ఇలా కావాలి, నువ్వు అలా కావాలి' అంటూ పసితనం నుంచే 'సక్సెస్' అనే గాలిని ఊదుతూ పోతే... ఆ మాటలు వారిలో బాగా నాటుకుపోతాయి.



కానీ అలా జరగనప్పుడు వాళ్ళు తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఈ వ్యాధి పిల్లలనే కాదు, సమాజాన్నంతటినీ పట్టి పీడిస్తోంది. 'ఆత్మహత్య చేసుకోవడం తప్పు' అని ఏ పిల్లవాడు గ్రహించకపోయినా... సమాజమంతా మేలుకోవాల్సిన సమయం ఆసన్నమైనట్టే. పిల్లలు తమ జీవితానందాన్ని పొందాలి. కానీ వాళ్ళు బాల్యాన్ని కోల్పోతున్నారు. విజయం సాధించాలనే ఈ రోగం అతి భయంకరమైనది.



మీరు అనుకున్నవన్నీ జరిగినంత మాత్రాన సక్సెస్ అయినట్టు కాదు. విజయం మీతోనే ప్రారరంభమవుతుంది. అది ఒక పువ్వు లాంటిది. మొక్కకు నీరు పోస్తే... పువ్వు దానంతట అదే విరబూస్తుంది. చేత్తో బలవంతంగా లాగితే... ఏ పువ్వూ వికసించదు. మీరు ఎంత ప్రయత్నించినా అది జరగని పని. ఆ పుష్పాన్ని తనకుతానుగా వికసించనివ్వండి.




నిజానికి విజయం మిమ్మల్ని ఎప్పుడో వరించింది. మీరు ఏనాడైతే తొలి శ్వాస తీసుకున్నారో.. ఆ రోజే మీరు విజయం సాధించారు. మీలోనికి శ్వాస వస్తూ పోతున్నంత కాలం... మీరు విజయం సాధిస్తున్నట్టే.



ఇవన్నీ జీవితంలో చాలా ముఖ్యమైన విషయాలు. జీవితంలో ఆశ అనేది లేకపోతే సర్వం సమాప్తమయిపోతుంది. కాబట్టి మీలోని ఆశను ఎన్నటికీ అంతం కానివ్వకండి. సదా చైతన్యవంతులై ఉండండి. చక్కగా జీవించండి



# L.I.P. పై యూట్యూబ్ ద్వారా ప్రత్యేక శిక్షణ

ఫిబ్రవరి రెండవ తేదీన ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో గల ఉపాధ్యాయులందరకు అభ్యసన అభివృద్ధి కార్యక్రమం (L.I.P.) పై ప్రత్యేక ఆన్లైన్ శిక్షణ కార్యక్రమం డైట్ భీమునిపట్నం నిర్వహించింది. ఆరోజు సాయంత్రం మూడు గంటలకు డైట్ స్టూడియో నుండి ఎల్.ఐ.పి. అమలు జరుగుతున్న తీరు గత వారంలో D.R.P.ల సందర్శన సమయంలో




కనుగొన్న అంశాలు, కొన్ని పాఠశాలల్లో సరిగా అమలు చేయకపోవడం, అమలు జరుగుచున్న చోట్ల ఉన్న బెస్ట్ ప్రాక్టీస్ మొదలగు అనేక అంశాలను ఈ ఓరియంటేషన్లో చర్చించడం, జరిగినది. ప్రిన్సిపాల్ ఈ మాణిక్యం నాయుడు తన సందేశంలో ఎల్.ఐ.పి. కార్యక్రమం పాఠశాలలకు ఎంతో మేలు చేసేదని, పకడ్బందీగా అమలు చేస్తే విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు పెరుగుతాయని, విద్యార్థుల సామర్థ్యాలు పెరగడం వలన పాఠశాల స్థాయి పెరుగుతుందని అందరు విద్యార్థులు అవగాహన స్థాయి పెంచుకుంటారని అన్నారు.




తాను సందర్శించిన పాఠాశాలలలో కనిపించిన పరిస్థితిని సమీక్షించారు. ఉపాధ్యాయులు రాస్తున్న లెస్సన్ ప్లాన్స్, డైరీలు రాసే పద్ధతులను వివరించారు. డైట్ అధ్యాపకుడు, ఎల్.ఐ.పి. సమన్వయకర్త జి జి ఎస్ నాగేశ్వరరావు ప్రతి సబ్జెక్టులో పుర్వంశాలు, టీచింగ్ పీరియడ్, ప్రాక్టీస్ పిరియడ్ ల నిర్వహణ, వినియోగించవలసిన కృత్యాలు మొదలగు అంశాలు వివరించారు. క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయుల మధ్య జరుగుతున్న చర్చల లోని అంశాలు, ఎదురయ్యిన వివిధ అవాంతరాలను అధిగమించడం ఎలా అనే అంశాలు చర్చించారు. విద్యార్థుల స్థాయి పరిశీలించే విధానం, గ్రేడుల విధానం, రికార్డులు నిర్వహించే విధానాల గురించి కూడా అధ్యాపకులు వివరించారు. సుమారు ఒక గంట 40 నిమిషాలు పాటు సాగిన యూట్యూబ్ ఓరియంటేషన్లో చివరగా ఉపాధ్యాయుల తో ఫోన్ ఇన్ లైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో ఉపాధ్యాయులు అడిగిన పలు ప్రశ్నలకు సందేహాలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది. ఇందులో అధ్యాపకులు సోమయాజులు, జె.మాధవి, షేక్ అల్లా ఉద్దిన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భీమిలి డైట్ ICT విభాగం సమర్పణలో జరిగింది.




ఈ కార్యక్రమాన్ని వీక్షించదలచిన వారు
'పై చిత్రాన్ని' క్లిక్ చేయండి.

# Role of ICT in 21st Century's Teacher Education.

... *Ch. V. Ramesh Kumar,* IT Cell, CSE Office, Amaravathi.

- ICT helps teachers in both pre-service and in-Service teachers training.
- ICT helps teachers to interact with students.
- It helps them in preparation their teaching, provide feedback.
- ICT also helps teachers to access with institutions and Universities, NCERT, NAAC NCTE and UGC etc.
- It also helps in effective use of ICT software and hardware for teaching – learning process.
- It helps in improve Teaching skill, helps in innovative Teaching.
- It helps in effectiveness of classroom.
- It also helps in improving professional Development and Educational management as well as enhances Active Learning of teacher Trainees.
- It is now replacing the ancient technology. As we know now-a day's students are always having competitive mind. So, teacher must have the knowledge of the subject. This can be done through ICT.
- ICT helps teachers in preparation for teaching. In order to introduce ICT in pre-service teacher education different methods and strategies are applied. Different tools are used such as word processing, Database, Spreadsheet etc. Various technology-based plans are used to help the teachers for their practice teaching.
- ICT prepares teacher for the use of their skills in the real classroom situation and make students for their future occupation and social life.
- ICT used as an „assisting tool" for example while making assignments, communicating, collecting data & documentation, and conducting research. Typically, ICT is used independently from the subject matter.
- ICT as a medium for teaching and learning. It is a tool for teaching and learning itself, the medium through which teachers can teach and learners can learn. It appears in many different forms, such as drill and practice exercises, in simulations and educational networks.
- ICT as a popular tool for organisation and management in Institutions.
- Teachers must provide technological support to learn using motion picture, animation, simulation training which helped student teachers to give model presentation. If the teacher is highly equipped with technology, the student will also be equipped with technology.
- It removes the traditional method of teaching and prepare teacher to apply modern method of teaching.
- ICT is playing an important role in student evaluation.
- ICT is store house of educational institution because all educational information can safely store through ICT.
- ICT helps Teacher to communicate properly with their students. So, ICT bridge the gap between teacher and students.
- ICT helps Teacher to pass information to students within a very little time.
- ICT helps Teacher to design educational environment.
- ICT helps Teacher to identify creative child in educational institute.

**Role of ICT in 21st Century's Teacher Education**

- ICT helps Teacher to motivate students and growing interest in learning.
- ICT helps Teacher for organizational preconditions (vision, policy and culture).
- It is also helping Teacher for their personnel support (knowledge, attitude, skills).
- ICT helpful for technical preconditions (infrastructure).
- ICT helpful for designed learning situations which are needed for both vocational education and the training of future teachers (in the teacher training institutes).
- Teacher training institutes can develop their curriculum using ICT.
- With the help of ICT Teacher training institutes can develop communication network.
- Teachers learn most from their own networks (learning from others) with the help of ICT

**Different Strategies for applying ICT in Teacher Education:**

- Providing adequate infrastructure and technical support.
- Applying ICT in all subjects.
- Applying new Pre-service teacher Education curriculum.
- By using application software, using multimedia, Internet e-mail, communities, understanding system software

# ఏకాంతం (కథ)

ప్రపంచమనే తోటలో జ్ఞాన వృక్షాలను నాటి, వాటిపై వికసించే అందమైన పుష్పాల పరిమళాలను దశదిశలా వ్యాపించడానికి దోహదపడతారు సద్గురువులు. కొందరు గురువులు తమ కార్యానికి సంకేతంగా, సూచనగా మామూలు తోటలను కూడా పెంచుతూ ఉంటారు. జపాన్‌లో అటువంటి గురువు ఉండేవాడు. ఆయన బోధించడంలో నిపుణుడే కాదు, తోటను అందంగా పెంచడంలోనూ మరింత నేర్పరి. చెట్లన్నా, పూలన్నా ఆయనకు ఎంతో ఇష్టం. అలా వేల పూల మొక్కలతో ఒక తోటను ఆయన పెంచాడు. రకరకాల, రంగురంగుల పూలతో కనువిందు చేసే ఆ తోటను చూడడానికి పరిసరప్రాంతాల నుంచి ఎంతోమంది వచ్చేవారు. ఆ తోట అందాన్ని పొగిడేవారు.

ఈ సమాచారం ఆ రాజ్యానికి చెందిన మంత్రికి తెలిసింది. అతను స్వయంగా వెళ్ళి, ఆ తోటను తిలకించి, పులకించిపోయాడు. వెంటనే రాజమహల్‌కు వెళ్ళి, రాజును కలిసి ''ప్రభూ! మన నగరంలో ఎంతో అందమైన తోట ఉంది. అది ఒక జెన్ గురువు పెంచిన అద్భుతమైన తోట. ప్రతి ఒక్కరూ చూసి తీరాల్సిన తోట. నేను ఎన్నో చోట్ల ఎన్నో ఉద్యానవనాలు చూశాను కానీ, దీనికి సరిసమానమైన దాన్ని ఎన్నడూ చూడలేదు. మీరూ ఓసారి దాన్ని దర్శించాలని నేను ఆశిస్తున్నాను'' అన్నాడు.

నిజానికి రాజు ఉద్యావనం ఎంతో విశాలమైనది. వందలాది పూల మొక్కలతో, లక్షలాది పూలతో నిత్యం కళకళలాడుతూ ఉంటుంది. అలాంటి ఉద్యానవనాన్ని చూసి కూడా మంత్రి ఇలా అంటున్నాడేమిటని రాజుకు ఆశ్చర్యం వేసింది. ''మంత్రిగారూ! వందలాది సేవకులు రాత్రింబవళ్ళు కష్టపడి పెంచుతున్న తోట మనది. ఎంతో నైపుణ్యం ఉన్న తోటమాలులు దాన్ని పర్యవేక్షిస్తున్నారు. దానితో పోటీ పడగలిగే, సరితూగే తోట వేరొకరికి ఉండడం సాధ్యమేనా? అదీ ఒక ధ్యాన గురువు పెంపకంలో ఉండడం అయ్యేపనేనా?'' అని ప్రశ్నించాడు. అప్పుడు మంత్రి ''అవును మహారాజా! మొదట్లో నేనూ అలాగే భావించాను. కానీ వెళ్ళి చూస్తే... అద్భుతం, అమోఘం, ఆశ్చర్యకరం. లక్షలాది పూలతో ఒక పుష్ప సాగరంలా కనిపించింది. అసంఖ్యాకమైన నక్షత్రాలతో నిండిన గగనం గుర్తొచ్చింది. నిజం ప్రభూ!'' అన్నాడు. ''అలాగా! అయితే మేమూ దర్శించవలసిందే. వెంటనే ఆ గురువుకు కబురు పంపండి. రేపు ఉదయం వారి తోటను మేము తిలకిస్తామని తెలియజేయండి'' అన్నాడు రాజు.

మంత్రి సంతోషించి, గురువుకు ఆ సంగతి తెలియజేశాడు. మరునాడు ఉదయం రాజు, రాణి, మంత్రి... పరివారంతో సహా ఆ గురువు తోటకు వెళ్ళారు. వారిని ఆయన ఆహ్వానించి, సాదరంగా తోటలోకి తీసుకువెళ్ళాడు. రాజు తోటనంతా చూస్తే... అంత పెద్ద తోటలో ఒకేఒక అందమైన ఉదయ కీర్తి పుష్పం తల ఆడిస్తోంది. మంత్రి నోట మాట రాలేదు. ఇదేమిటన్నట్టు రాజు, రాణి ఒకరినొకరు చూసుకున్నారు. రాజు తన పక్కనే నిలబడిన గురువుతో ''మీ తోటలో లక్షలాది మనోహర పుష్పాలు ఉన్నట్టు విని, చూద్దామని వచ్చాను. కానీ...'' అన్నాడు. ''అవును మహారాజా! లక్షలాది పుష్పాలతో తోట నిండుగా ఉండేది. కానీ అవన్నీ అలాగే ఉంటే... అన్నిటి మధ్యా ఉన్న ఈ అపురూపమైన పుష్పాన్ని మీరు గమనించరేమోనని రాత్రికి రాత్రే అన్నిటినీ కోసేశాం'' అన్నాడు గురువు. ఆ పుష్పాన్ని రాజు గమనిస్తూ ''అది ఒంటరిగా ఉంది'' అన్నాడు.

గురువు పెద్దగా నవ్వుతూ ''ఒంటరిగా కాదు మహారాజా! ఏకాంతంగా ఉంది'' అన్నాడు. ఆయన మాటల్లో మహత్తేమిటో కానీ... రాజు, రాణి, మంత్రి, సేనాని.... ఇలా అందరి దృష్టీ ఆ పువ్వు మీద పడింది. ఏదో నిత్య సత్యం గోచరించినట్టు.. అదో రకమైన ప్రశాంతత వారందరినీ ఆవరించింది. 'ఏకాంతం' అనే మాట అద్వైతానుభూతి కలిగించినట్టనిపిం చింది. అంతా నిశ్చలత్వం తొణికిసలాడుతున్నట్టు తోచింది. నిజానికి ఈ ప్రపంచంలో ప్రతి జీవి ఏకాంతంగానే వస్తుంది. ఎందరున్నా తనదైన ఏకాంతంగానే జీవిస్తుంది. ఏకాంతంగానే నిష్క్రమిస్తుంది. బయట ఎవరున్నా, ఎందరున్నా, ఎన్ని ఉన్నా... అన్నీ ఏదో ఒక సమయంలో విడిపోయేవే, విడిచిపోయేవే. అందుకే ''తనకు తానే బంధువు, తనకు తానే శత్రువు'' అన్నాడు భగవద్గీతలో శ్రీకృష్ణుడు. ఎన్నో ప్రపచనాల సారాన్ని ఒక్క పనితో ఆ జెన్ గురువు సూచించాడు. ఏకాంతం అందాన్నీ, ఆనందాన్నీ ఇస్తుంది. ఎన్నో రాచకార్యాలతో తీరికలేకుండా సతమతమయ్యే రాజు ప్రతిరోజూ ప్రవచనాలను వినడానికి రాలేదు. అందుకే అతను తనను కలుసుకున్న అవకాశాన్ని... ఆ నిత్య సత్యాన్ని బోధించడం ద్వారా గురువు సద్వినియోగం చేశాడు.






ఐక్యరాజ్యసమితి (United Nations - UNO) ప్రతి సంవత్సరం మార్చి 21ని అంతర్జాతీయ అటవీ దినోత్సవంగా జరుపుతోంది. ఈ రోజున రకరకాల అడవులు, వాటివల్ల ఈ ప్రపంచానికి కలుగుతున్న ప్రయోజనాల్ని వివరిస్తోంది. ఈ భూమిపై అడవులే లేకపోతే... సకల జీవరాశి ఉండేదే కాదు. అడవుల వచ్చే ఆక్సిజన్ ద్వారానే మనం బతుకుతున్నాం. మనం వాడే వస్తువుల్లో 95 శాతం అడవుల నుంచి వచ్చేవే. సబ్బులు, షాంపూలు, మందులు, ఆహార పదార్థాలు అన్నింటికీ మూలం అడవులే. మనమే కాదు... జంతువులు, పక్షులు, క్షీరదాలు, క్రిమికీటకాలన్నీ అడవులపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. గ్రామాలు, తండాల్లో పేదరికాన్ని తగ్గించడంలో అడవులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రతి సంవత్సరం అటవీ దినోత్సవానికి ఓ ప్రత్యేక థీమ్‌ని కేటాయిస్తున్నారు. ఆ సంవత్సరమంతా ఆ థీమ్ అమలులో ఉంటుంది. ఈ సంవత్సరం అడవుల పునరుద్ధరణ (Forest restoration) అనే థీమ్ ఎంపికచేశారు. తద్వారా అన్ని దేశాలు, ప్రభుత్వాలూ... అడవుల్ని పెంచాలి. నరికేసిన చెట్ల స్థానంలో మళ్లీ మొక్కల్ని పెంచాలి. అవి చెట్లు అయ్యేలా కృషి చెయ్యాలి. తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలి. లక్కీగా మన తెలుగు రాష్ట్రాలు రెండింటిలోనూ అడవుల శాతం పెరుగుతోంది. అంటే ఈ థీమ్ మన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో బాగా అమలవుతోందన్నమాట. అడవుల్ని పెంచడం, అటవీ ఉత్పత్తుల్ని సరైన మార్గంలో సేకరించడం ద్వారా... స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచాలన్నది కూడా ఈ సంవత్సరం థీమ్‌లో భాగంగా ఉంది. ఈ ప్రత్యేక దినోత్సవం రోజున ప్రపంచ దేశాలన్నీ ఓ పండుగలా దీన్ని జరుపుతాయి. ప్రజల్లో అడవుల పట్ల అవగాహన కల్పిస్తాయి. అలాగే స్కూళ్లలో అడవులపై విద్యార్థులకు కాంపిటీషన్లు, చిత్రలేఖనం, డిబేట్లు వంటివి నిర్వహిస్తాయి. అందరూ మొక్కలు నాటేలా, పెంచేలా ప్రోత్సహిస్తాయి. ఈ దిశగా ఐక్యరాజ్యసమితిలో భాగమైన అడవులు, ఆహారం, వ్యవసాయ సంస్థ (FAO)... ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుంది. అడవుల్ని పెంచడానికి ఉన్న అవకాశాలను ప్రోత్సహిస్తుంది. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల్లో వాతావరణ మార్పులనేవి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఉత్తర, దక్షిణ ధ్రువాల్లో మంచు పర్వతాలు కరిగిపోతున్నాయి. ఫలితంగా సముద్రాల్లో నీటి మట్టం పెరుగుతోంది. వాతావరణంలో వేడి పెరిగిపోవడమే దీనికి కారణం. అదే మొక్కలు, చెట్ల సంఖ్యను పెంచితే... వాతావరణంలో కార్బన్ డై-ఆక్సైడ్‌ని మొక్కలు పీల్చేసుకుంటాయి. తద్వారా వేడి తగ్గి... భూమికి హాని జరగకుండా ఉంటుంది. ఆ దిశగా ప్రయత్నాలు జరగాలనే ఉద్దేశంతో ఈ అటవీ దినోత్సవాన్ని జరుపుతున్నారు. అడవులు అన్నీ చేస్తున్నా జాలి లేని మానవుడు... తన స్వార్థం కోసం అడవుల్ని నరికేస్తున్నాడు. ఒకప్పుడు అడవులు ఉండే ప్రాంతాల్లో ఇప్పుడు పట్టణాలు, నగరాలూ వచ్చేశాయి. నోరు లేని చెట్లు మానవుడి కబ్జా దాహానికి బలైపోతున్నాయి. దాని వల్ల కలిగే అనర్థాలు కూడా ఎక్కువగానే ఉన్నా... ప్రభుత్వాలు చేయాల్సినంత చెయ్యకపోవడం వల్ల అడవుల పరిరక్షణ అనేది సాధ్యం కావట్లేదు. లక్కీగా తెలుగు రాష్ట్రాల్లో మాత్రం అడవుల్ని పెంచేందుకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి.




అమరవీరుల దినోత్సవం సందర్భంగా యావత్ భారతదేశం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లను స్మరించుకుంటుంది. మార్చి 23, 1931 న బ్రిటీష్ వారు ప్రస్తుతం పాకిస్థాన్ లోని లాహోర్ సెంట్రల్ జైలులో ఈ ముగ్గురిని ఉరితీశారు. విప్లవ వీరులు భారత స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, శివరామ్ రాజ్‌గురు , సుఖ్‌దేవ్ థాపర్ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం మార్చి 23ని షహీద్ దివస్ గా జరుపుకుంటాము. 1928 లో లాలా లజపతి రాయ్ మరణానికి ప్రతీకారం తీర్చుకోవడానికి భగత్ సింగ్ ఒక పోలీసు అధికారిని చంపాలని పథకం వేశారు.

సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా అహింసాయుత నిరసనకు నాయకత్వం వహించిన లాలా లజపతిరాయ్ పై లాఠీ ఛార్జ్ చేయాలనీ.. బ్రిటీష్ పోలీసు అధికారి జేమ్స్ ఎ స్కాట్ ఆదేశించాడు. ఈ దాడిలో గాయపడిన రాయ్ మరణించారు. దీనికి ప్రతీకారం తీర్చుకోవాలని భావించిన భగత్ సింగ్, రాజ్‌గురు , సుఖ్‌దేవ్ లు కలిసి ఆ బ్రిటీష్ పోలీసు అధికారి స్కాట్‌ను ఉరితీయాలని ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా 1929 ఏప్రిల్ 8న ఢిల్లీలోని సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీపై భగత్ సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్ ముగ్గురూ బాంబులు వేశారు. జేమ్స్ స్కాట్ అనుకొని పొరపాటున జార్జ్ శాండర్స్ అనే కానిస్టేబుల్‌ను కాల్చి చంపారు. ఆ తరువాత "ఇంక్విలాబ్ జిందాబాద్".. విప్లవం.. వర్ధిల్లాలి అనే నినాదంతో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లారు.

అప్పుడు బ్రిటిష్ వారు ఈ ముగ్గురు స్వాతంత్ర సమరయోధులపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. అభియోగం మోపింది. ముగ్గురినీ అరెస్టు చేసిన పోలీసులు హత్య కేసులు పెట్టి జైలుకు పంపారు. ఈ ముగ్గురుని మార్చి 23, 1931 న బ్రిటీష్ ఇండియా (ప్రస్తుతం పాకిస్థాన్) లోని లాహోర్ సెంట్రల్ జైలులో బ్రిటీషర్లు ముగ్గురిని ఉరితీశారు. సట్లెజ్ నది ఒడ్డున ముగ్గురి అంత్యక్రియలు జరిగాయి. స్వాతంత్యం వచ్చిన అనంతరం.. ప్రతి సంవత్సరం మార్చి 23 ని షహీద్ దివాస్ లేదా అమర వీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నాము.


(ఫోటో క్రెడిట్: గిరిధర్ అప్పాజీ నాగ్ వై)

జాతీయ అమరవీరుల స్మారకం యొక్క ఈ ఫోటో 1931లో లాహోర్ జైలులో ఉరితీసిన తర్వాత ఇక్కడ దహనం చేయబడిన భగత్ సింగ్, సుఖ్‌దేవ్ మరియు రాజ్‌గురుల స్మారక చిహ్నం లాహోర్ (ప్రస్తుతం పాకిస్థాన్)లోని షాద్‌మన్ కాలనీకి దారితీసే రౌండ్ అబౌట్ వద్ద ఒకప్పుడు లాహోర్ జైలు ఉరిశిక్ష ఉండేది. 1931 మార్చి 23న ఇదే స్థలంలో భగత్ సింగ్, రాజ్‌గురు మరియు సుఖ్‌దేవ్ థాపర్ స్వాతంత్ర్యం కోరుతూ నినాదాలు చేయడంతో ఉరితీయబడ్డారు. బ్రిటీష్ వలస పాలన నుండి. భగత్ సింగ్‌ను ఉరితీసినప్పుడు, 1915లో ఇదే క్రాసింగ్‌లో ఉరి తీయబడిన స్వాతంత్ర్య సమరయోధుడు కర్తార్ సింగ్ శరభా యొక్క ఛాయాచిత్రాన్ని అతను ఎప్పుడూ జేబులో పెట్టుకుని ఉండేవాడని అతని తల్లి పేర్కొంది.




ఒకప్పుడు మనం నిద్రలేవగానే మన కళ్ల ముందు కనిపించే చిన్ని నేస్తం పిచ్చుక. ఇంటి చూరుల్లో, గోడల నెర్రెల్లో గూడు కట్టుకుని కళ్లు తెరవగానే కనిపించే ఈ చిన్న జీవాలు చేసే కిచకిచలు నేడు పల్లెల్లోనే కరువయ్యాయి. కమ్యూనికేషన్ రంగంలో వచ్చిన విప్లవం వీటి చావు కొచ్చింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనే తాపత్రయంలో ఇబ్బడి ముబ్బడిగా ఏర్పాటుచేస్తున్న సెల్‌టవర్లు ఈ చిన్నారి నేస్తాలకు మరణ శాసనాన్ని రాస్తున్నాయి. సెల్ టవర్ల నుంచి వెలువడే రేడియేషన్‌కు ఈ చిట్టి గువ్వలు బలవుతున్నాయి. దీంతో పర్యావరణాన్ని తన శక్తిమేరకు కాపాడే పిచ్చుకలను రక్షించేందుకు పక్షి ప్రేమికులు నడుం బిగించాల్సిన పరిస్థితి వచ్చింది. గుప్పెడు గింజలు వేస్తే చాలు కలకాలం తోడుంటామని మన చెంతనే ఉండే ఈ ఊరపిచ్చులను మనమే కావాలని దూరం చేసుకుంటున్నాం. చూడడానికి చిన్న ప్రాణే అయినా, జీవవైవిధ్యంలో తన వంతు పాత్రను పోషిస్తోన్న పిచ్చుక అంతరించిపోతే ఏమవుతుంది అన్న ప్రశ్నకు చరిత్రే సమాధానం చెప్తుంది. ఒకప్పుడు చైనాలో పిచ్చుకలంటే చీడ పురుగులుగా భావించేవారట.

పంటలను నాశనం చేస్తున్నాయని, ఆహార ధాన్యాలను అధికంగా తినేస్తున్నాయనే అపోహతో చైనాలో పిచ్చుకల జాతిని నాశనం చేయడానికి నడుం బిగించారట.



ఫలితంగా చైనాలో అతి తక్కువ సమయంలో పిచ్చుకలు మొత్తం నశించాయట. వాస్తవానికి పిచ్చుకల ఆహారం పంటపొలాలపై దాడి చేసే చిన్న చిన్న పురుగులు, క్రిమికీటకాలు. ఈ సంగతి గ్రహించని చైనీయులు వాటిని వినాశాన్ని కోరుకున్నారు. పిచ్చుకలు లేని కారణంగా పంటలకు మరింతగా పురుగు పట్టి 1958-61 మధ్య కాలంలో చైనా తీవ్రమైన ఆహారకొరతను ఎదురుకొందట.



ఈ విషయాన్ని చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రపంచానికి తెలియకుండా దాచిపెట్టిందని అంటుంటారు. కాబట్టి చరిత్ర ఎలా ఉన్నా ఈ చిన్ని ప్రాణిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఎంతైనా ఉంది. పర్యావరణాన్ని కాపాడే ఈ పిచ్చుకల జాతిని సంరక్షించుకునేందుకు మనం నడుం బిగించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పల్లెల్లో నివసించే వారు ఊరపిచ్చుకల గూళ్లు కనబడితే వాటిని జాగ్రత్తగా సంరక్షించుకోవాలి. నేడు 'ప్రపంచ పిచ్చుకల దినోత్సవం' సందర్భంగా ఆ చిన్ని జీవిని ఒకసారి గుర్తుచేసుకోవాలనే ఈ కథనం. ఊర పిచ్చుకలను సంరక్షించాలన్న లక్ష్యంతో ఏటా మార్చి 20 వ తేదీని పిచ్చుకల సంరక్షణ దినంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు.

మొట్టమొదటి ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని 2010 లో పాటించారు. అంతర్జాతీయంగా పిచ్చుకల సంరక్షణ కోసం ఈ దినోత్సవాన్ని నేచర్ ఫరెవర్ సొసైటీ ఆఫ్ ఇండియా.. ఫ్రాన్స్‌కు చెందిన ఎకో-సిస్ యాక్షన్ ఫౌండేషన్, ఇతర జాతీయ, అంతర్జాతీయ సంస్థల తోడ్పాటుతో నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న సహజ జీవ వైవిధ్యం, జాతుల సంరక్షణ అవసరాన్ని గుర్తించి, వాటిని కాపాడుకోవడానికి ప్రజలను ఏకం చేయడమే ఈ పిచ్చుకల దినోత్సవ ముఖ్యోద్దేశం.



గత రెండు సంవత్సరాల నుండి భీమునిపట్నం డైట్ నందు ప్రతి సంవత్సరం మార్చి 20 న ప్రపంచ పిచుకల దినోత్సవాన్ని నిర్వహిస్తు, చాత్రోపాధ్యాయులలో అవగాహన పెంచుతూ, కాలేజి పరిసరాలలో పక్షులకు నీటి వనరులను ఏర్పరచడం జరుగుతుంది.




**ఫిబ్రవరి 20 న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవంను భీమిలి డైట్ నందు నిర్వహించడమైనది. వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎల్. సుధాకర్** మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించేదే అంతర్జాతీయ సామాజిక న్యాయ దినం అని, ఈ రోజును పేదరికం, మినహాయింపు, లింగ సమానత్వం, నిరుద్యోగం, మానవ హక్కులు, సామాజిక రక్షణ వంటి సమస్యలను పరిష్కరించడం కోసం జరుపుకుంటారని, ఉపాధి, సామాజిక రక్షణ, సామాజిక సంభాషణ, ప్రాథమిక సూత్రాలు, హక్కుల ద్వారా అందరికీ న్యాయమైన ఫలితాలకు హామీ ఇవ్వడమే ఈ రోజు యొక్క ప్రత్యేకత అని, 26 నవంబర్ 2007న, సర్వసభ్య సమావేశం అరవై మూడవ సెషన్ నుండి మొదలుకొని, ఫిబ్రవరి 20ను ఏటా ప్రపంచ సామాజిక న్యాయం దినోత్సవంగా జరుపుకుంటామని జనరల్ అసెంబ్లీ ప్రకటించిందని ఆయన అన్నారు. హుమనిటిస్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు మాట్లాడుతూ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాలు, అభద్రత, పేదరికం, సమాజాలలో అసమానతలు వంటి తీవ్రమైన సవాళ్లు ఉన్నాయి కాబట్టి సామాజిక న్యాయాన్ని ఆకాంక్షిస్తూ ఫిబ్రవరి 20 న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్నిజరుపుకుంటున్నారన్నారు.

మనమందరం రాజ్యాంగ స్ఫూర్తిని తీసుకొని అందరు సమానమనే భావాన్ని కలిగి ఉండి, ఇతరుల హక్కులకు భంగం కలిగించకుండా అన్ని వర్గాలకూ న్యాయం అందే విధంగా జీవించాలని హితవు పలికారు.

ఈ సందర్భంగా చాత్రోపాధ్యాయులు ప్లకార్డులు ప్రదర్శించి సామజిక్ న్యాయం కోసం అందరు కృషి చేయాలని నినాదాలు చేసారు.



డైట్ దరియాగంజ్, ఢిల్లీ ప్రిన్సిపాల్ రామ్ కిషోర్ గారిని సన్మానిస్తున్న భీమిలి డైట్ ప్రిన్సిపాల్ శ్రీ మాణిక్యం నాయుడు, డిఈఓ, ఎపిసి

-




ఒక గణిత గుర్తుకు ప్రత్యేకంగా దినోత్సవం జరపడం ఆశ్చర్యం అనిపిస్తుందా?.... అవును ఇది నిజం.

ఈ π యొక్క విలువ 22/7 అంటే సుమారుగా 3.1415. π యొక్క విలువ లోని మొదటి మూడు సంఖ్యలను అనగా 3 (మార్చి), 14 (14 వ తేది) గా తీసుకొని ప్రతి సంవత్సరం π దినోత్సవం జరుపుతున్నారు. π విలువ 22/7 కావున జులై 22 వ తేదీని π సామీప్య/ ఉజ్జాయింపు/ రమారమీ దినోత్సవం (Pi Approximation Day) గా జరుపుకుంటారు.

π విలువ నాలుగు దశాంశాల వరకు 3.1415 కావడంవల్ల 2015 సంవత్సరం మార్చ్ నెల 14 వ తేదీని అమెరికన్లు సూపర్ π దినోత్సవంగా జరుపుకున్నారు. తిరిగి సూపర్ π దినోత్సవం శతాబ్దం తర్వాత అంటే 2115 లో సంభవిస్తుంది.

**ఎప్పటి నుంచి పై దినోత్సవం జరుపుతున్నారో తెలుసా?**

1988 లో మొట్టమొదటి సారిగా Pi డే అధికారిక లేదా పెద్ద ఎత్తున వేడుకను అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త లారీ షా (Larry Shaw) నిర్వహించారు. United States House of Representatives 2009 లో Pi Day హోదాకు మద్దతు ఇచ్చారు.




**π అంటే?**

π అనగా ఒక వృత్తం యొక్క చుట్టుకొలత మరియు వ్యాసముల నిష్పత్తి. గణిత స్థిరాంకాలలో కరణీయ సంఖ్య (దశాంశం తదుపరి శేషము 0 అంటె శూన్యము రాకుండా, ఒకే అంకె పునరావృతం కాకుండా, అంకెల పరంపరంగా అనంతంగా కొనసాగుతూనే ఉంటుంది) అయిన π చాలా ముఖ్యమైనది.

చుట్టుకొలతను ఆంగ్లంలో Perimeter అంటారు. దీనికి గ్రీకు పదం "περίμετρος". ఆ పదంలోని మొదటి అక్షరమైన π ను ఈ విలువకు సంకేతంగా గణిత శాస్త్రవేత్త విలియమ్ జోన్స్ (William Jones) 1706 లో మొదటి సారిగా ఉపయోగించాడు. తరువాత కొంత కాలానికి 1737 లో స్విస్ గణిత శాస్త్రజ్ఞుడు లియొనార్డ్ ఆయిలర్ (Leonhard Euler) ద్వారా ఇది బహుళ ప్రచారంలోకి వచ్చింది.




**π గురించి మరిన్ని విశేషాలు తెల్సుకుందాం:**

భారత గణితవేత్తలు వేదాంగాలలోనూ, సులభ సూత్రాలలోనూ దీన్ని చర్చించి, విలువను గణించారు. ఒక వృత్తం చుట్టుకొలత దాని వ్యాసానికి మూడింతల పొడుగుం ఉంటుందని లెక్కించారు. మహాభారత భీష్మ పర్వంలో (XII: 44) π విలువను 3 గా సూచించారు.



ఆర్య భట్ట దీనిని 62832/20000 = 3.1416 గా గణించాడు. నాలుగు దశాంశాలవరకూ ఈ విలువ ఖగోళ శాస్త్రంలో ఖచ్చితంగా సరిపోయింది.

గణిత శాస్త్రవేత్తలు 22/7 ఫలితాన్ని 64 కోట్ల దశాంశం వరకు లెక్కించారు. విచిత్రం, ఒక్కసారంటే ఒక్కసారి కూడా 123456 లు వరుసగా రాలేదు.

*గ్రీకువర్ణమాలలో π స్థానం 16, అలాగే ఆంగ్ల వర్ణమాలలోనూ P అక్షర స్థానం 16. విశ్వ విఖ్యాత భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జన్మించింది కూడా మార్చి నెల 14 వ తేదీనే.* π విలువను 64 కోట్ల దశాంశాల వరకు పరిష్కరించారు. ఈ సంఖ్యను ఏకబిగిన చదవడానికి 133 సంవత్సరాల కాలం పడుతుంది. అంటే మళ్ళీ వచ్చే సూపర్ π దినోత్సవం (2115) వరకు కూడా చదవడం పూర్తికాదు.

14 మార్చి నుండి 22 జులై వరకు (రెండు తేదీలను కలిపి) 131 రోజులు. ఐక్యూ 131 గా ఉన్నవారిని అత్యంత మేధో సంపత్తిగలవారిగా పరిగణిస్తారు. ఇంకా 131 ఒక ప్రధాన సంఖ్య.

భీమునిపట్నం డైట్ లో తొలిసారిగా π దినోత్సవం గత సంవత్సరం ఇదే రోజున నిర్వహించడం జరిగింది. చాత్రోపాధ్యాయులు π విశేషాలు వివరిస్తూ పలు కృత్యాలు నిర్వహించారు.





## డైట్ సుందరీకరణ

**ఫిబ్రవరి 18 19 తేదీలలో జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం పరిసరాలను సుందరీకరణ చేయాలన్న ఉద్దేశంతో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎల్ సుధాకర్ ఆధ్వర్యంలో స్పెషల్ ఫీజు నుండి తోటకు అనువైన మంచి మొక్కలను కొనుగోలు చేసి చాత్రోపాధ్యాయులు, అధ్యాపకులు అందరు కలసి మొక్కలు నాటడం జరిగింది. ఇదే సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల మెంటర్ టీచర్స్ టీం, మరియు ఢిల్లీ ఎస్సీఈఆర్టీ బృందం డైట్ ను సందర్శించిన సందర్భంగా వారిచే కొన్ని మొక్కలను నాటించడం జరిగింది. నాటిన మొక్కల సంరక్షణ కొరకు చాత్రోపాధ్యాయులను బృందాలుగా ఏర్పరచి ఒక్కో ప్రాంతంలో కొన్ని మొక్కలను ఒక్కో బృందానికి అప్పగించడం జరిగింది. ఈ విధంగా డైట్ కళాశాల పరిసరాలను పర్యావరణ అనుకూలంగా మొక్కలతో సుందరీకరణ చేసే కార్యక్రమం నకు అంకురార్పణ జరిగినది. చాత్రోపాధ్యాయులు బృందాల వారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని ప్రిన్సిపాల్ మాణిక్యం నాయుడు కోరారు. కార్యక్రమంలో ఎస్.త్రినాధరావు, మాధవి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.**



# డైట్ లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



ఫిబ్రవరి 21 న జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకగా నిర్వహించడం జరిగింది. తెలుగు అధ్యాపకురాలు ఎం. మహాలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల కళా వేదికను వివిధ తెలుగు కవులు వర్ణమాల అక్షరాలు పటాలతో సుందరంగా అలంకరించారు ఆరోజు మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్య అతిథి విశ్రాంత అధ్యాపకుడు మృత్యుంజయరావు మరియు ఇతర అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ మాతృభాష యొక్క మాధుర్యం సౌందర్యం తెలుగు భాష గొప్పదనం గురించి ప్రసంగించారు ఛాత్రోపాధ్యాయుని ఇందుమతి తెలుగు భాష విశిష్టతపై మధురమైన గేయాన్ని ఆలపించింది. హ్యూమానిటీస్ అధ్యాపకుడు



త్రినాధరావు సారిపల్లి మేగడ రామలింగ స్వామి రచించిన పద్యం పాలమీగడల కన్నా పంచదారలకన్న ను శ్రావ్యంగా గానం చేశారు.



ప్రథమ సంవత్సర ఛాత్రోపాధ్యాయుని మునిసా తన మాతృభాష అయిన ఉర్దూ గొప్పతనం గురించి మాట్లాడారు మాతృభాష దినోత్సవం చరిత్ర ఆవశ్యకత మొదలగు వివరాలను ప్రథమ సంవత్సర ఛాత్రోపాధ్యాయురాలు శ్యామల చక్కగా వివరించింది విజ్ఞాన శాస్త్ర అధ్యాపకుడు షేక్ అల్లావుద్దీన్ మాట్లాడుతూ ప్రాచీనం అత్యాధునికం అన్ని భాషల పదాల పాపలను కలుపుకుంటుంది తెలుగు అని అన్నారు. ఉత్సాహమైన నృత్యాన్ని ప్రదర్శించారు.



ఛాత్రోపాధ్యాయులకు మీలో ఎవరు చాంపియన్ పేరుతో తెలుగు అధ్యాపకురాలు చూసి నిర్వహించారు. విజేతలైన చంద్రిక ఎం శ్రీను లకు ముఖ్య అతిథి బహుమతులను అందజేశారు. ప్రథమ సంవత్సర ఛాత్రోపాధ్యాయుడు సంపత్ తెలుగు తల్లి చిత్రాన్ని తయారు చేశాడు. వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది.



....యం.మహాలక్ష్మి, తెలుగు అధ్యాపకురాలు.

## 'గోదావరి బాలోత్సవ్' గేయం

రారండోయ్ బాలల్లారా - రారండోయ్ రారండి
గోదావరి బాలోత్సవం మీ వేడుక కనరండి
రండి, రారండి మీలోని ప్రతిభను చూపండి
॥రారండోయ్ బాలల్లారా॥
ఆటపాటలతో అలరిద్దాం, రాండోయ్ రారండి
చక్కగా బొమ్మలు వేసేద్దాం, రారండోయ్ రారండి
ఆటపాటలతో అలరిద్దాం, రాండోయ్ రారండి
చక్కగా బొమ్మలు వేసేద్దాం, రారండోయ్ రారండి
మట్టితో బొమ్మలు చేసేద్దాం, కార్టునులను గీసేద్దాం
రండి, రారండి, మీలోని సూచనలు తాకండి
॥రారండోయ్ బాలల్లారా॥
చిట్టి పొట్టి కథలు వినిపిద్దాం, రారండోయ్ రారండి
తెలుగును చక చక చదివేద్దాం, రారండోయ్ రారండి
పద్య భావాన్ని చెప్పేద్దాం- రారండోయ్ రారండి
ఆంగ్ల పదాలను రాసేద్దాం - రారండోయ్ రారండి
క్విజ్ పోటీల్లో పాల్గొందాం, బహుమతులెన్నో గెలిచేద్దాం
రండి, రారండి మీలోని ఘనతను చాటండి
॥రారండోయ్ బాలల్లారా॥
రండి రారండి - మీలోని ప్రతిభను చూపండి
రండి, రారండి - మీలోని సృజనను తాకండి
రండి రారండి - మీలోని ఘనతను చాటండి
॥రారండోయ్ బాలల్లారా॥

***రచన:*** శ్రీ కొమ్ముల వెంకట సూర్యనారాయణ మరియు లండా సుధాకర్
***స్వర కల్పన, గానం:*** లండా సుధాకర్ అధ్యాపకులు, డైట్, భీమునిపట్నం.

## ప్రేరణా గీతం

వందేమాతరం ....... వందేమాతరం ......
వందేమాతరం ......
భావదాస్యపు కారు చీకటులు తొలగించే రవి కిరణం...
వందేమాతరం ...
బకిన్చంద్రుని భావావేశం భారత జనులకు మానస
గీతం.... వందేమాతరం ...
జలజల సెలయేరుల గానం - వందేమాతరం
కిలకిల రవముల పలుకులకర్థం - వందేమాతరం
మిల మిల మెరిసే తారల రూపం - వందేమాతరం
ముసి ముసి నగవుల హాస్యపు భావం - వందేమాతరం
ప్రకృతి పాడిన సుస్వర గీతం - వందేమాతరం
గంగా గౌతమి గలగల శబ్దం - వందేమాతరం
పండిత పామర రంజిత గీతం - వందేమాతరం
పావన జీవన ముక్తికి మార్గం - వందేమాతరం
సమరసభరత దేశపు గానం - వందేమాతరం
నిత్య సాధన ప్రేరణ గీతం - వందేమాతరం
స్వతంత్ర వీరుల సమర నినాదం - వందేమాతరం
దశ హస్తంబుల దుర్గ స్వరూపం - వందేమాతరం

***సేకరణ:*** శ్రీ త్రినాధరావు సారిపల్లి, అధ్యాపకులు, డైట్, భీమునిపట్నం.

## విజ్ఞాన శాస్త్ర దినోత్సవ గీతం

విజ్ఞానంతోనే వికసించు జగత్తు
పిల్లలు చదివే దానికి విత్తు
కాలం ఏదైనా దేశం ఏదైనా చెప్పే చదివేదైనా బాల్యమొక్కటే
పూవు వంటి పసిప్రాయం వసివాడి పోకుండా
కాపాడే బాధ్యత అందరిదీ - మన అందరిదీ.

విజ్ఞానపు వికసింపులు విధిని మార్చే పూల కాంతులు
శాస్త్రవేత్తల పిలుపు శాస్త్రీయ అలలకు మెరుపులు
ప్రకృతిలో అణువణువు పరిశోధనలకు పిలుపు
ఆ ప్రేమను పంచాలి పిల్లలకు – చదువులబడి

వింతవింత ఆలోచనలు - విద్యార్థులలో గమనించి
విజ్ఞానపు నిఘుడాన్ని గురువులు వివరిస్తే
గ్రామ మూలల నుండి రామన్ వంటి విజ్ఞానులు
ఎందరెందరో మహామహులు మన ముందుకు వస్తారు

పాఠమే పాటగా శాస్త్రమే ఆటగా
గురువే విద్యార్థికి చక్కని నేస్తంగా
మనసును మురిపిస్తే బాధలు మరిపిస్తే
తరగతి గదిలో రేపటి తరగని నిధులు
...... త్రినాధ రావు సారిపల్లి, అధ్యాపకులు.




భూమిపై మానవ మనుగడకు అవసరమైన ప్రధాన అవసరాలలో నీరు ఒకటి. నీటి వనరు లేకుండా, భూమిపై మనిషికే కాదు ఏ ప్రాణికి మనుగడే ఉండదు. కొందరు నీరు లేక అల్లాడిపోతుంటే.. కొందరు మాత్రం నీటిని చాలా వృథా చేస్తున్నారు. అలాంటి వారికి అవగాహన కల్పించి.. నీటి ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం మార్చి 22 వ తేదీన ప్రపంచ నీటి దినోత్సవాన్ని జరుపుకుంటారు.



అన్ని దేశాలలో నీరు, పరిశుభ్రత సౌకర్యాలు. పారిశుధ్యం కోసం అవసరమైన మెరుగుదలని కూడా ఈ రోజు హైలైట్ చేస్తారు.

**సహజవనరులపై పెరిగిన ఒత్తిడి**

జనాభా పెరుగుదలకు అనుగుణంగా.. నీటి వనరుపై మరింత ఒత్తిడి పెరిగింది. ఇది అన్ని సహజ వనరుల దోపిడికి దారితీస్తుంది. ఫలితంగా.. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిటీలు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. ఐక్యరాజ్యసమితి అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 2.2 బిలియన్ల మంది ప్రజలు సురక్షితమైన నీరు లేకుండా మనుగడ సాగిస్తున్నారు.

**మొదటిసారి ఎప్పుడు జరిపారో తెలుసా?**

1992 వ సంవత్సరంలో మార్చి 22 న ప్రపంచ నీటి దినోత్సవం జరుపుకునేలా...




ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రకటించారు. మార్చి 22 న ప్రపంచ నీటి దినోత్సవాన్ని అంతర్జాతీయంగా పాటించాలన్న ఆలోచన, 'పర్యావరణం, ప్రగతి' అనే అంశంపై బ్రెజిల్‌లోని రియో డిజనీరియో వేదికగా 1992 లో జరిగిన ఐరాస సమావేశంలో రూపుదిద్దుకుంది. ఇందులో భాగంగా ఏటా మార్చి 22 న ప్రపంచ నీటి దినోత్సవంగా పాటిస్తున్నారు. ఈ క్రమంలో 1993 లో మార్చి 22 వ తేదీన మొదటిసారిగా నీటి దినోత్సవం జరిపారు.



ఒక్కో ఏడాది ఒక్కో అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. ఈ ఏడాది 'భూగర్భ జలాలు, కనిపించని వాటిని కనిపించేలా చేయడం' (Groundwater, making the invisible visible) థీమ్‌ను ఐరాస ప్రకటించింది. భూగర్భ జలాల ప్రాముఖ్యతపై దృష్టి సారించి, అధిక దోపిడీ గురించి అవగాహన పెంచడమే ఈ థీమ్ లక్ష్యం. ఇది భూగర్భ జలాల ప్రాముఖ్యతపై దృష్టి సారించి.. ప్రజలలో నీటిపై అవగాహన పెంచుతుంది.

www.worldwaterday.org ప్రకారం ప్రపంచంలోని మంచినీళ్లు దాదాపు భూగర్భ జలాలే. ఐరాస అంచనా ప్రకారం.. ప్రపంచంలోని 2.2 బిలియన్ల మంది ప్రజలు సురక్షితమైన నీరు అందుబాటులో లేకుండానే జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2030 నాటికి ప్రతీ ఒక్కరికీ పరిశుభ్రమైన నీటిని అందజేయడమే లక్ష్యంగా ఐరాస పెట్టుకుంది. ఇక, అంతరిక్షం నుంచి చూస్తే భూమి నీలి రంగులో కనిపించడానికి కారణం నీరు. భూమిపై 75 శాతం వరకూ నీటి వనరులు ఉన్నాయి.

భూగోళం మీద నీటి వనరులలో 99 శాతం ఉప్పు నీరే. ఇందులో 97 శాతం సముద్రాల్లో ఉండగా, మిగతాది నదులు, చెరువుల్లో ఉంది. తాగడానికి ఉపయోగపడే జలాలు కేవలం 1 శాతం మాత్రమే ఉన్నాయి. అందులో 0.86 శాతం చెరువులు, 0.02 శాతం నదుల్లో, మిగతా 0.12 శాతం భూగర్భ జలాలు. అంటే ప్రపంచ వ్యాప్తంగా కేవలం 0.3 శాతం ఉపయోగపడే నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ వనరులే ప్రపంచవ్యాప్తంగా ఉన్న 750 కోట్ల మందికి పైగా దాహాన్ని, ఇతర అవసరాలను తీరుస్తున్నాయి. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ

తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరులతోనే ముడిపడి ఉంది. జీవం నీటితో మొదలైంది.. ప్రకృతి నీటితోనే నడుస్తోంది. అభివృద్ధి జరగాలంటే నీటి వనరులు కావాలి. జీవవైవిధ్య రక్షణ, జీవం



నీటితోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా ఈరోజు జరుగుతున్నదేంటి? నీటిని వృధా చేస్తూ కలుషితం చేసి విషతుల్యంగా మార్చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే, ఉన్న నీటిని వృధాగా నేల పాలు చేస్తున్నాం. నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేసి తాగడానికి వీల్లేని విధంగా తయారుచేస్తున్నాం.

"2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన జలం ఉండనే ఉండదు.. జనం స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు పులుముకుంటారు.. కెమికల్ బాత్ చేస్తారు.



సరిహద్దుల్లో ఉండాల్సిన సైన్యం నీటి వనరుల చుట్టు కాపలా ఉంటుంది.. తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారు. స్త్రీ, పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుంది'' దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు.

భారతీయులకు నీటి విలువ తెలుసు కాబట్టే నీటిని గంగమ్మ అంటూ పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు



హారతులిస్తారు. నీటిని వృధా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకం అవుతుందికదా!. నీటిని కాపాడాలి, ప్రతి నీటి బొట్టూ విలువైందే. ఆలోచించండి... భూగోళంలో కేవలం 0.3 శాతం మాత్రమే శుద్ధనీటి వనరులు ఉన్నాయి. ఇప్పటికే చాలా భాగం కలుషితమయ్యాయి. పూర్తిగా కలుషితమైతే పరిస్థితేంటి? రాబోయే తరాలకు మనం ఇచ్చేదేంటి? .

# సర్వపాత్ర పోషకుడుగా ఉపాధ్యాయుడు

ఉపాధ్యాయుడంటే ఒక దేశాన్ని రక్షించే పరోక్ష సైనికుడు. ఉపాధ్యాయుడంటే నేటి బాలల రక్షకుడు, భావి పౌరుల సంరక్షకుడు. తన జ్ఞానాన్ని అందరికీ అందించే రాయబారి. సంపూర్ణ మూర్తిమత్వానికి ప్రతిరూపం, సర్వతోముఖావృద్ధికి ప్రతిబింబం. విద్యార్థుల సందేహాలను తీర్చుతూ, వాళ్ళ జ్ఞాన నిర్మాణానికి తోడ్పడే సౌకర్యకర్త. విద్యార్థుల ప్రవర్తనలో మార్పును తీసుకొచ్చే సంస్కర్త. తన మాటలతో విద్యార్థులను మాయచేసి ఆకట్టుకునే మాంత్రికుడు.

విద్యార్థుల మధ్య తగవులు వస్తే వాటిని పరిష్కరించి, సమన్వయ పరిచే విద్యార్థుల బంగారు భవిష్యత్తే తన అంతిమ లక్ష్యంగా భావించే వ్యక్తి. జ్ఞానాన్ని అందించడంలో తన జీవితాన్నే అంకితం చేసే త్యాగశీలి. న్యాయమూర్తి

విద్యార్థిని సంపూర్ణమూర్తిగా తీర్చిదిద్దడంలో నిరంతరంగా ప్రయత్నించే భగీరథుడు.

నూతన విషయాలను ఎప్పటికప్పుడు అన్వేషించే పరిశోధకుడు.

ఉద్యోగ నిమిత్తం బదిలీ చేయబడుతూ నూతన ప్రాంతాలను సందర్శించే సందర్శకుడు, వలసదారుడు.

విద్యార్థుల జీవితాలకు పునాది వేసే గొప్ప ఇంజనీరు. సత్యం, ధర్మం, న్యాయం, అభివృద్ధి కోసం పోరాటం చేసే వీరుడు. పర్యావరణాన్ని ప్రేమిస్తూ, ప్రకృతి సిద్ధాంతాన్ని అనుసరించే పకృతివాది.

అణగారిన వర్గాల వారికి సైతం జ్ఞానాన్ని అందించే ఉత్తముడు. మానవ సంఘంలో బాధ్యతగల పౌరులలో ప్రథముడు.

పిల్లలతో తన అభిప్రాయాలను పంచుకుని వాళ్ళతో ఆడుతూ, పడుతూ ఆనందించే సహచరుడు. విద్యార్థులలో నూతనత్వాన్ని ప్రసాదించే పుణ్య పురుషుడు.

ఆత్మ విశ్వాసం కోల్పోయిన అధముడికి సైతం ధైర్యం కలిగించే ధీరుడు అంతర్గతమైన, మధురమైన మనస్సుదృష్ట్యా సౌందర్య వంతుడు. సంపూర్ణమైన జ్ఞానంతో వెలుగుతూవున్న తేజస్సు గల ముఖం గలవాడు.

తనదైనశైలిలో నూతన సిద్ధాంతాలను ప్రతిపాదించే తత్వవేత్త. నిరంతరం దృఢమైన సంకల్పం కలిగిన మహర్షి.

........ విష్ణు వర్ధన్ , ద్వితీయ సంవత్సర చాత్రోపాధ్యాయుడు.
ప్రభుత్వ డైట్, భీమునిపట్నం.




# International Women's Day

Women are the largest in tapped reservoir of talent in the world. ...Hillery Clinton

It's a time to celebrate the achievements of women whether social, political, economic or cultural. it is no secret that's the future is female and the month of March is marked as women history month all across the globe. The day marks a call to a gender equal world-free of bias, stereotypes and discrimination and one that he is diverse, equitable, inclusive while differences are valued and celebrated.

According to the United Nations educational scientific and cultural organisations (UNESCO), international Women's Day emerged from the labour movements across North America and Europe. The first National Women's Day was observed in the United States on February 28, 1909, which the socialist party of America, dedicated in honour of the 1908 government workers strikes in New York, where women protested against harsh working conditions. In 1917, Women of Russia choose to protest and Strike for 'bread and peace' on the last Sunday of February, which fell on 8$^{th}$ march on the Gregorian Calendar. The moment ultimately led to the enactment of women's struggle in Russia.

Historically the combination of purple green and white symbolise women's equality. Purple signifies justice and dignity, green symbolises hope, white represents purity. Here are 10 reasons where we have to overcome the situations globally.

1. 28 girls a minute are being forced to marry against their will.
2. 1 in 3 women will experience violence.
3. To Bridge gender gap
4. to acquire leadership positions in equal ratio.
5. 181 million girls and young women are not in education, employment or training.
6. 72 countries do not allow women to open a bank account.
7. One in 10 women have self-harmed because of their body image.
8. fight for the leadership positions in health sector.
9. Women are taking on three times as much domestic work as man.
10. Higher poverty rates than men.

The international Women's Day is celebrated every year with a specific theme to analyse the importance globally. The UN announced the first annual theme as "**celebrating the past planning for the future**".

Each and every country celebrate their own National Women's Day giving priority them. In India we are also celebrating the National Women's Day on 13th February annually it is the commemorate the birth anniversary of a Revolutionary activist, poet and politician Sarojini Naidu.

Now, the women are globally uniting to empower their talents in social economic cultural and political ways. Imagine a gender equal world a world free of bias, stereotypes and discriminations. A world that diverse equitable and inclusive. A world where difference is valued and celebrated. Together we can forge women's equality. collectively we can all- "embrace equity". Celebrate women's achievement. Raise awareness about discrimination. Take action to drive gender parity.

**....B.V. Rama Lakshmi, ZPHS, Aripaka**.

## *Learning Improvement Programme (L.I.P.) – D.I.E.T. Faculty as State Observers*

We all know that the Learning Improvement Programme (L.I.P.) has been launched in the last week of November 2022 to improve the Learning Levels of students at Upper Primary Level.



The programme is being implemented in 5 school subjects Telugu, English, Mathematics, Science & Social Studies from classes VI to VIII. The programme is started with a baseline assessment of the students in the



month end of November 2022. Since then, the teachers are following what is suggested in the module and the orientation provided through DRPs. In this context the SIEMAT, A.P. has formed State teams with the SRPs of L.I.P. 3 member teams are formed.



As a part of this Sri U.M. Naidu, Principal (FAC), Govt. D.I.E.T, Bheemunipatnam has lead the team and visited the schools in the Vizianagaram district.



Sri G.G.S. Nageswara Rao, Lecturer in English has been drafted to Anakapalli district as a team lead of the state team. Both have visited the High Schools, U.P. Schools, KGBVs in the allotted districts for 3 days from 14.02.23 to 16.02.23. The headmaster of ZPHS, Bylapudi Sri. Giri also visiting schools with them.Sri U.M. Naidu has visited 6 schools, observed 12 teachers' classes covering 5 mandals in Vizianagaram district. Sri G.G.S. Nageswara Rao has visited 9 schools, observed 9 teachers classes covering 6 mandals of Anakapalli district.



They have observed whether the teachers are aware of the strategies to be followed in Teaching Period, Practice Period etc? Whether the L.I.P baseline and monthly progress of the students are recorded or not? Whether the teachers are incorporating the strategies suggested in L.I.P in their lesson plans etc. The observations made and the suggestions provided are shared with the State officials.



.





# ఆంధ్ర యూనివర్సిటీ ఐ.ఐ.యమ్. లో డైట్ అధ్యాపకులు



ఫిబ్రవరి 20 న ఆంధ్ర యునివర్సిటీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమేంట్ నందు జరిగిన బైజుస్ కంటెంట్ సమీక్షా సమావేసమునకు డైట్ నుండి ప్రిన్సిపాల్ శ్రీ యు. మాణిక్యం నాయుడు, అధ్యాపకుడు గొట్టేటి రవి హాజరయ్యారు. జిల్లా విద్య శాఖాధికారిని శ్రీమతి చంద్రకళ, డిప్యూటి విధ్యాదికారి జి. గౌరీ శంకర్ రావు , బైజుస్ జిల్లా నోడల్ అధికారి సత్యనారాయణ తో పాటు వివిధ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఐ.ఐ.యమ్. కు చెందిన ప్రొఫెసర్ అమిత్ చక్రవర్తి, ప్రొఫెసర్ అనురాధ గార్లు పాఠశాల స్థాయిలో ఈ-కంటెంట్ వినియోగం, వాడుతున్న డిజిటల్ పరికరాలు గురించి తెలుసుకున్నారు. బైజుస్ వినియోగంలో టీచర్స్ అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్ధులకు ఎటువంటి డిజిటల్ కంటెంట్ అయితే అనుకూలంగా ఉంటుందో, బైజుస్ నందు చేయవలసిన మార్పుల గురించి చర్చ జరిగింది.

## DON'T ARGUE WITH DONKEYS ...Fable




**The** donkey said to the tiger:
- "The grass is blue".
The tiger replied:
- "No, the grass is green."
The discussion heated up, and the two decided to submit him to arbitration, and for this they went before the lion, the King of the Jungle.
Already before reaching the forest clearing, where the lion was sitting on his throne, the donkey began to shout:
- "His Highness, is it true that the grass is blue?".
The lion replied:
- "True, the grass is blue."
The donkey hurried and continued:
- "The tiger disagrees with me and contradicts and annoys me, please punish him."
The king then declared:
"The tiger will be punished with 5 years of silence."
The donkey jumped cheerfully and went on his way, content and repeating:
- "The Grass Is Blue"...
The tiger accepted his punishment, but before he asked the lion:
- "Your Majesty, why have you punished me? after all, the grass is green."
The lion replied:
- "In fact, the grass is green."
The tiger asked:
- "So why are you punishing me?".
The lion replied:
- "That has nothing to do with the question of whether the grass is blue or green.
The punishment is because it is not possible for a brave and intelligent creature like you to waste time arguing with a donkey, and on top of that come and bother me with that question."

The worst waste of time is arguing with the fool and fanatic who does not care about truth or reality, but only the victory of his beliefs and illusions. Never waste time on arguments that don't make sense...



There are people who, no matter how much evidence and evidence we present to them, are not in the capacity to understand, and others are blinded by ego, hatred, and resentment, and all they want is to be right even if they are not.
When ignorance screams, intelligence is silent. Your peace and quiet are worth more.




పరీక్షా పర్వ్ 4.0 లో భాగంగా పదవ తరగతి పబ్లిక్ పరిక్షలకు హాజరవుతున్న ప్రభుత్వ పాటశాలల విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తూ పరిక్షలు వ్రాయడానికి అవసరమైన నైపుణ్యాలు అలవరచుకోవడం పై అవగాహనా కార్యక్రమం ఉమ్మడి విశాఖ జిల్లాలో ఫిబ్రవరి 13వ తేది నుండి 22వ తేది వరకు నిర్వహించబడింది. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ , రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మరియు రాష్ట్ర విద్య శిక్షణ పరిశోధన సంస్థ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమం, జిల్లా విద్య శిక్షణా సంస్థ DIET, భీమునిపట్నం పర్యవేక్షణలో ఉమ్మడి జిలాలోని వివిధ




యాజమాన్యాలకు చెందిన 10 ప్రభుత్వ పాఠశాలలలో జరిగింది. DIET సైకాలజీ అధ్యాపకురాలు శ్రీమతి J. మాధవి ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు .

మొదటిరోజు కార్యక్రమాన్ని ప్రాంతీయ విద్య సంచాలకులు శ్రీమతి M. జ్యోతికుమారి గారు చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



ప్రారంభించారు. డైట్ అధ్యాపకులు శ్రీమతి మాధవి, షేక్ అల్లాఉద్దిన్ మరియు వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీనివాస్, భవాని మరియు హరిబాబు పాల్గొన్నారు. ఆత్మవిశ్వాసంతో ఇష్టపడి చదివి ప్రశాంతంగా పరిక్షలు వ్రాసి విద్యార్థులందరూ ఉత్తీర్ణులవ్వాలని శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి చిట్టివలస జిల్లాపరిషత్ ఉన్నత పాటశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ P. మురళీమోహనరావు అధ్యక్షతన అవగాహనా కార్యక్రమం జరిగింది.



ఫిబ్రవరి 14 వ తేదీన చోడవరం జిల్లాపరిషత్ బాలికోన్నత పాటశాలలో జరిగిన పరిక్షపర్వ్ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి B. రవికళ మరియు మండల విద్యాశాఖాధికారి శ్రీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.విద్యార్థులు సమయాన్ని ప్రణాళికాబద్ధంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సబవరం



కస్తురిబా బాలిక విద్యాలయం నందు నిర్వహించబడిన అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి మృదుల మరియు ఇతర ఉపాధ్యాయునులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



15 వ తేదీన కశింకోట జిల్లాపరిషత్ ఉన్నత పాటశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీధరరెడ్డి, మండల విద్యాశాఖాధికారి శ్రీ చిట్టిబాబు, స్టూడెంట్ కౌన్సలర్ శ్రీ M. శంకర్ ప్రసాద్ పాల్గొన్న పరిక్షపర్వ్ లో

వక్తలందరూ విద్యార్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రసంగించారు. పరిక్షల సమయంలో కలిగే ఒత్తిడిని ఎలా అధిగమించాలో శంకర ప్రసాద్ సూచించారు.



19 వ తేదీన A.P రెసిడెన్షియల్ పాటశాల, పెదబొడ్డేపల్లిలో ప్రిన్సిపాల్ శ్రీ శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన పరిక్షపర్వ్ కార్యక్రమంలో విద్యార్థులు తమ బలాలు, బలహీనతలు, అవకాశాలు, భయాలను విశ్లేషించుకుంటూ సమయాన్ని పూర్తిగ సద్వినియోగం చేసుకోవాలని శంకర ప్రసాద్ సూచించారు.



ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కండి

టెన్త్ విద్యార్థులకు సూచనలిస్తున్న గొండు సీతారామ్

సీతంపేట: స్థానిక మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్‌లో సోమవారం 'పరీక్ష పర్వ్' కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యం నింపేందుకు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్, జిల్లా డైట్ సభ్యులు సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు గొండు సీతారామ్ మాట్లాడుతూ పరీక్షలు జీవితంలో ఒక భాగమని, భయాన్ని వీడి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని పరీక్షలు రాయాలని సూచించారు. మోటివేషనల్ స్పీకర్ జగ్గారావు మాట్లాడుతూ మనల్ని మనం సెన్సిటైజేషన్ చేసుకుని స్థిరమైన మనస్సుతో పరిస్థితులను ఎదుర్కోవాలన్నారు. డైట్ ప్రిన్సిపాల్ మాణిక్యాల నాయుడు మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దాని కోసం కష్టపడాలని తెలిపారు. కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు మాధవి, అల్లావుద్దీన్, మోటివేషన్ స్పీకర్ గిరి ప్రసాద్, సీఆర్‌పీఎఫ్ ప్రతినిధులు బి.శంకుల, కె.లవకుశ, ప్రవీణ, పాఠశాల ప్రధానోపాధ్యాయి శాంతికుమారి, ఎడ్యుకేషన్ సెక్రటరీలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గౌరవనీయులు శ్రీ గొండు సీతారాం గారు ఫిబ్రవరి 20 వ తేదీన మధురానగర్ GVMC ఉన్నత పాటశాలలో జరిగిన పరీక్షా పర్వ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సానుకూల దృక్పథంతో విజయాన్ని అందుకోవాలని, విద్యార్థులందరూ ఒత్తిడి లేకుండా ఆనందంగా పరిక్షలు రాయాలని ఆశీర్వదించారు.




ఈ కార్యక్రమంలో డైట్ ప్రధానాచార్యులు శ్రీ U. మాణిక్యం నాయుడు, D.I శ్రీమతి సువర్ణ ప్రధానోపాద్యాయురాలు శ్రీమతి శాంతి కుమారి, సైకాలజిస్ట్ శ్రీ K. జగ్గారావు, బాలల హక్కుల పరిరక్షణ టాస్క్ ఫోర్స్ సభ్యులు శ్రీ లవకుశ మరియు శ్రీమతి ప్రవీణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో జిల్లా విద్యశాఖాదికారిణి శ్రీమతి L. చంద్రకళ, డైట్ ప్రధానాచార్యులు శ్రీ U. మాణిక్యం నాయుడు, ప్రధానోపాద్యాయులు, మండల విద్యాశాఖాధికారి శ్రీ పైడపు నాయుడు, పాల్గొన్నారు. ఏ రోజు పాఠాలు ఆ రోజు చదువుకుంటూ ఉన్న ౩౦ రోజుల సమయాన్ని ప్రణాళికా బద్ధంగా సద్వినియోగం చేసుకుంటే , ఒత్తిడిని అధిగమించి ఆనందంగా పరిక్షలు వ్రాయవచ్చని సూచించారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో 21 వ తేదీన అరుకువేలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ సుందరరావు మరియు ఉపాద్యాయులు పరిక్షపర్వ్ అవహాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. 22 వ తేదీన పాడేరు గిరిజన ఆశ్రమోన్నత బాలుర పాటశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ జాన్, మండల విద్యాశాఖాదికారిణి శ్రీమతి సరస్వతి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పైన పేర్కొన్న అన్ని పాఠశాలలలోను డైట్ అధ్యాపకురాలు శ్రీమతి మాధవి పరీక్షా పర్వ్ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. సుమారు రెండు వేల మంది విద్యార్థులకు భయపడకుండా పరిక్షలు రాయడంపై అవగాహనా కల్పించారు. ఒత్తిడిని అధిగమిస్తూ పరీక్షలను పండుగలా రాయడానికి అవసరమైన నైపుణ్యాలు, చిట్కాలు, పరిక్షల సమయంలో చేయాల్సినవి మరియు చేయకూడనివి వివరించారు.

**మాధవి గారి మరిన్ని సూచనలు :**

పరీక్షలేమి కొత్త విషయం కాదు గత 10 సంవత్సరాలుగా విద్యార్థులు FA, SA వంటి పరిక్షలు రాస్తూనే వున్నారు. కేవలం పబ్లిక్ పరీక్ష అయినందుకే యుద్ధానికి సన్నద్ధమవుతున్నట్లు పిల్లలూ, పెద్దలూ భావించడం, ఆందోళన చెందడం జరుగుతుంది. పరీక్షలంటే భయం పోయి సానుకూల దృక్పథం అలవర్చుకోవాలి.సాధారణంగా పరీక్షలకి సంబంధించి పిల్లలు ఎదుర్కునే ప్రధాన ఇబ్బందులు -- ఆందోళన, ఏకాగ్రత కుదరకపోవటం, జ్ఞాపకశక్తి లేకపోవడం .

పరిక్షలంటే టెన్షన్ కొంతవరకు వుండాలి. లేకపోతే పిల్లలూ చదవడం మాని ఆట పాటలతో కాలం గడిపేస్తారు. కాని అదే టెన్షన్ ఎక్కువైతే మానసిక ఒత్తిడి పెరిగి శరీరం మీద ప్రభావం చూపుతుంది. కాలు వణకడం, చేతుల్లో చమట పట్టడం, నిద్రలేమి మొదలైనవి ఒత్తిడికి గురైన వారిలో కనిపించే లక్షణాలు. చదివింది గుర్తుకి రాక అయోమయంలో సరిగ్గా రాయలేరు. అందుకే అధిక ఒత్తిడికి గురి కాకుండా వుండే మార్గాలు వెతుక్కోవాలి.

## Positive attitude,

**సానుకూల దృక్పథం**

నేను చదివిన ప్రశ్నలు పరీక్షలో రావేమో, సరిగ్గా రాయలేనోమో అనే ఆందోళనే ఒత్తిడికి కారణం, అందుకే అన్ని చదివిన ప్రశ్నలే వచ్చినట్లు, పక్ష బాగా రాసినట్లు వుహించుకోవాలి. అప్పుడు శరీరంలో హ్యాపీ హార్మోన్లు విడుదలౌతాయి. ఒత్తిడి తగ్గి ప్రశాంతంగా పరిక్షలు రాయగలుగుతారు.




**Time Management**

**సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం:**

ఎప్పటి పాటాలు అప్పుడు చదువుకోవడం, ఒక టైం టేబుల్ వేసుకొని, కష్టం అనిపించే

సబ్జెక్టు కు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూ, ప్రణాళికకు కట్టుబడి కృషి చేస్తే తప్పక విజయాన్ని సాధించవచ్చు. మార్కుల కోసం కాకుండా సబ్జెక్టు మీద ఇష్టం పెంచుకొని చదివితే ఒత్తిడి ని జయించవచ్చు.

**జ్ఞాపకశక్తి పెంచుకోవడం**

చదివినదంతా గుర్తుపెట్టుకొని పరీక్షా లో రాయాలంటే జ్ఞాపకశక్తి కావాలి. దీన్ని సాధనతో మెరుగుపరచుకోవాలి. చదివినదాని తరచు పునశ్చరణ చేసుకుంటూ వుంటే బాగా గుర్తుంటుంది. జ్ఞాపకశక్తి బాగుండాలంటే మంచి నిద్ర అవసరం. నేర్చుకున్న సమాచారం అంత మెదడు లో నిక్షిప్తమయి, మర్నాడు తాజాగా కొత్త విషయాలు నేర్చుకోవడానికి మెదడు చురుగ్గా తయారవుతుంది .

**ఆహారం, నిద్ర**

భోజనం, నిద్ర మానేసి గంటలు, గంటలు గదిలో తలుపులు మూసుకొని చదవడం కాదు, పట్టపగలు, మంచి వెలుతురు వున్న చోట చదువుకోవాలి. పండ్లు, కూరగాయలు ప్రత్యేకించి ఆకుకూరలు తీసుకోవాలి. జంక్ ఫుడ్స్ కి దూరంగా వుండడం మేలు, రోజు 5 నుండి 6 గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలి. తగినంత నీరు తాగాలి. లేదంటే శరీరం అలిసిపోతుంది. జీర్ణ సామస్యలు తలెత్తుతాయి.మెదడు చురుగ్గా పనిచేయాలంటే గంటకోసారి నీరు తాగాలి.

**బ్రేక్ తీసుకోవడం, వ్యాయామం చేయడం**

కదలకుండా ఎక్కువ సమయం పాటు కూర్చొని చదువుతూ వుంటే శరీరభాగాలకు రక్త సరఫరా సరిగ్గా వుండదు. రెండు గంటలకోసారి 10 నిముషాలు బ్రేక్ తీసుకోవడం వల్ల చదివినది బాగా గుర్తుంటుంది తప్ప టైం వేస్ట్ కాదు.ఈ సమయంలో ప్రాణాయామం, మెడిటేషన్, వాకింగ్ లాంటివి చేయడం వలన ఆక్సిజన్ శరీరభాగాలకు, మెదడుకు పుష్కలంగా అందుతుంది.మరింత ఉత్తేజంతో మరల చదవడం ప్రారంభించవచ్చు.

**ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి**

నాకేమి రాదు, నేనేమి చదవలేదు అనే భావనను రానీయకూడదు. మాదిరి ప్రశ్న పత్రాలు, గత సంవత్సర ప్రశ్నా పత్రాలు విశ్లేషించుకోవాలి. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకుంటూ, సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలి. చదవడానికి వేసుకున్న ప్రణాళికని ఖచ్చితంగా అమలు చెయ్యాలి, వాయిదాలు వేయకూడదు. పరీక్షా పేపర్ కష్టంగా ఉంటుందనో, నేను రాయలేనేమో అనుకోకుండా , కష్టబడి చదివితే ఎలా వచ్చినా రాయగలననే ఆత్మవిశ్వాసంతో పరిక్షలకు వెళ్ళాలి.

**పరిక్షల సమయంలో**

పరీక్షా సమయానికి అరగంట ముందుగానే పరిక్షా కేంద్రానికి చేరుకోవాలి. పేపెర్ తీసుకున్న వెంటనే గట్టిగా ఊపిరి తీసుకొని, మొత్తం ప్రశ్నలన్నీ చదవాలి. బాగా రాయగలను అనుకున్న జవాబు తో మొదలు పెట్టాలి. మనం ఎంత చదివామన్నది కాదు, ఎంత బాగా రాయాగాలిగామన్నది ముఖ్యం. చేతివ్రాత స్పష్టంగా అర్ధమయ్యేటట్లు వుండాలి.ఏదైనా జవాబు మద్యలో మరిచిపోతే ఆలోచిస్తూ అక్కడే ఆగిపోకుండా తరువాతి ప్రశ్నకు వెళ్ళాలి. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయడానికి ప్రయత్నించాలి. ఏది వదిలి పెట్టకూడదు. సమయం పూర్తయ్యేవరకు హాలు నుండి బయటకు రాకూడదు. అయిపోయిన పరీక్షలో చేసిన తప్పులు గురించి బాధపడితే రేపటి పరిక్షకు ప్రశాంతంగా చదవలేము. అందుకే జరిగిపోయిన దాని గురించి ఆలోచించడం మాని మరల అలంటి తప్పు జరగకుండా ఏమి చేయాలో ఆలోచించాలి. సెల్ఫోన్ కు, TV కి దూరంగా వుండాలి.




స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దాన్ని సాధించడానికి ప్రణాళికా ప్రకారం కృషి చేస్తూ, వున్నా సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ పైన చెప్పిన చిట్కాలన్నీ పాటిస్తూ ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరిక్షలు రాయగలిగితే పరిక్షలు పండుగే కదా! విజయానికి అవరోధాలు వుండవచ్చేమో గాని అడ్డదారులుండవు. ఆ అవరోధాలదారుల్లో ఆనంద నిధి వుంటుంది. శ్రమపడితే విజయం తప్పక నీ స్వంతమవుతుంది. పదవతరగతి విద్యార్థులందరూ సానుకులదృక్పధాన్ని అలవరచుకొని, ప్రణాళికాబద్ధంగా శ్రమిస్తూ, ఒత్తిడిని అధిగమించే పద్ధతులు పాటిస్తూ ఆత్మవిశ్వాసంతో పండగలా పరిక్షలు రాయాలని,కోరుకున్న విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ --

...జె. మాధవి. అధ్యాపకురాలు, డైట్, భీమిల

.

## Role of Teachers in Providing Equal Opportunities to Students

......G.G.S. Nageswara Rao

The motto of any educational institute should be to ensure equality among the students. Hence it is the responsibility of the teachers to provide equal opportunities for all strata of students irrespective of their caste, creed, gender, and any other socio-economic status. School is

The place where children learn to respect the feelings of others, care for others, and showing concern for all by participating in all the school related activities. For this to happen, the teachers need to be more open minded, flexible, adoptable, acceptable, encouraging etc. If one category of students is given priority in the class, the self-esteem of the others will be deteriorated and they become more inferior. While interacting with the teachers from the recent Delhi SCERT team, it is known that there is no segregation of students seating in the classrooms based on gender in Delhi schools. Boys and girls sit together, side by side in the same bench or in the adjacent chairs in the classroom. Hence, we also need to reflect on this.

So better to discourage formation of groups among students on the basis of gender, race, calibre etc. for sharing of notes, having lunch together, playing in the ground etc. The students are to be encouraged to develop mutual respect towards the other sex. An environment is to be created where students from the marginalized groups also participate equally in all the activities. The teachers need to focus on the academic as well as personal challenges faced by the girls and try to solve them as early as possible. Equal opportunity should be given to all students for all academic and curricular activities.

## పుస్తక పరిచయం







పిల్లలను పెంచటం ఒక కళ. తల్లితండ్రులు, బంధువులు, స్నేహితులు, ఇరుగుపొరుగు కుటుంబాలను చూసి.. వారి అనుభవాల నుంచి పాఠాలను నేర్చుకున్న తర్వాత మాత్రమే అర్ధమయ్యే కళ. ఆధునిక సమాజంలో ఈ కళ చాలా అరుదుగా కనిపిస్తూ ఉంటుంది. ఈ కళను సులభంగా అందరికీ అర్ధమయ్యే భాషలో అందరికీ అందించటానికి - హార్ట్‌ఫుల్‌నెస్ ఫౌండేషన్ ఆధ్యాత్మిక మార్గదర్శి దాజి (కమలేష్ జి పాటిల్) రాసిన పుస్తకం 'ద విజిడమ్ బ్రిడ్జి' (The Wisdom Bridge). దీనిలో మొత్తం 9 అధ్యాయాలు ఉన్నాయి. అవి పిల్లలను పెంచటం వెనకున్న సవాళ్లు, వాటిని ఎదుర్కొవటానికి అందుబాటులో ఉన్న మార్గాలను సూచిస్తాయి.

''ఫరఫెక్ట్ పేరెంట్స్ అంటూ ఎవరూ ఉండరు. అందరూ పేరెంట్స్ అయిన తర్వాతే నేర్చుకుంటారు. పిల్లలు తమ తల్లితండ్రులు ప్రపంచంలోనే అత్యుత్తతమైన వారు అనుకుంటారు. పేరెంట్స్ కూడా తప్పులు చేస్తూ ఉంటారు. వాటిని సరిదిద్దుకొని ముందుకు వెళ్తూ మరో సారి తప్పులు చేయకపోవటమే అత్యుత్తమైన మార్గం'' అని దాజి ఈ పుస్తకంలో పేర్కొంటారు. ఆధునిక యుగంలో ఎడతెగని ఒత్తిడిలో ఉన్న కొత్త తరం తల్లితండ్రులు తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకమిది. ఇందులో పిల్లలను పెంచేందుకు అవసరమైన టిప్స్ మాత్రమే కాదు, వారిని ఉన్నత ఆధ్యాత్మిక విలువలు ఉన్న మార్గానికి తీసుకువెళ్లే సూచనలూ లభిస్తాయి. ఈ పుస్తకం అమెజాన్, 99బుక్ స్టోర్, ఫ్లిప్ కార్ట్ మొదలగు ఆన్లైన్ స్టోర్స్ లో దొరుకుతుంది. ----------

............ సుసర్ల సూర్యప్రకాష్

# A Report on Beach Cleaning in Sagar Nagar Beach on 26.02.23.



The D.I.E.T students have participated in the beach cleaning programme conducted on 26th February Sunday.It is a thrilling experience for all of us as we have gone there by a bus arranged for us from Bheemunipatnam. Some of our classmates attended from their homes. We have reached a little bit late. By the time we have reached Sagar Nagar beach, the distrct officials



including the Collector Dr. A. Mallikarjuna, The DEO madam Smt. L. Chandrakala, Samagra APC sri B. Srinivasa Rao, The DIET Principal, Sri. U. Manikyam Naidu and the DIET



faculty have involved in the collection of plastic and other waste from the beach. We felt very happy that the collector sir has given a chance to take a photo with all our students and our faculty.



The Collector sir has expressed that it is everybody's responsibility to keep our beaches clean for the sake of our future generations and it is possible with the support of the youth and the voluntary organizations. Students from more than 10 colleges have and school students have participated along with many voluntary organizations, employees, philanthropists and the common public. Our team from Bheemili is led by our Vice Principal sir Sri L. Sudhakar. We have collected nearly 20 bags of plastic & other waste from the beach.



We have reached to our hostel around 8.30 AM. Thanks to the participants for extending their support in making the beach neat and clean.



....V.B. Satwik, II year

## డైట్ లో ఘనంగా సైన్సు దినోత్సవం

భారత శాస్త్రవేత్త సీవీ రామన్ అధునాతనమైన పరికరాలు లేకపోయినా తన ఆలోచనకు ప్రయోగ రూపంలో జవాబు లభిస్తుందని నమ్మకంగా ఉన్నట్లుగానే 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నాడు. ఆ రోజును పురస్కరించుకొని భారత దేశంలో జాతీయ సైన్స్



దినోత్సవంగా నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా భీమిలి డైట్ లో 2023 ఫిబ్రవరి 28 న సైన్సు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఛాత్రోపాధ్యాయులు తయారు చేసిన వివిధ విజ్ఞాన, వైజ్ఞానిక ప్రదర్శనను ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ ప్రారంభించారు.

స్థానిక పాఠశాలల విద్యార్థులు ఈ ప్రదర్శనలోని నమూనాలను, ప్రాజెక్టులను

తిలకించారు. మధ్యాహ్నం వరకు ఈ ప్రదర్శన కొనసాగింది. అనంతరం మూడు గంటలకు ఉత్సవ సమావేశం జరిగింది. ముఖ్య అతిథి డైట్ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు మాట్లాడుతూ ప్రపంచాన్ని నడిపించేది విజ్ఞాన శాస్త్రమని, ఇది గతిశీలమైనదని అన్నారు. శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి, శ్రమకోర్చి ప్రపంచం కోసం ఎన్నో అంశాలు కనిపెట్టడం వలన మనం వినియోగిస్తున్నామని, వారికీ కృతజ్ఞులమై ఉండాలన్నారు.



కాబోయే ఉపాధ్యాయులుగా సైన్సు దృక్పథం కలిగి ఉండాలని, విద్యార్థులలో సైన్సు ఆలోచనలు రగిలించాలని అన్నారు.

చాత్రోపాధ్యాయులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సైన్సు ఎక్సిబిషన్ లో ప్రదర్శించిన నమునాలలోఉత్తమమైన వాటిని ఎంపిక చేసి వాటికీ బహుమతులు ప్రిన్సిపాల్ అందజేశారు.





విజేతల వివరాలు:

**Working Models**: I Prize: G.Divya, V. Bharathi, K. Ramalakshmi.
II Prize: sk Latheefa, s. Sharmila, Ch. Prabodhini.
III Prize: R. Devi, P. Pushpa, P. Mounika.
**Eco-friendly** I Prize: Lokesh Kumar, N. Rajesh, M. Srinivas
II Prize:
M. Revathi, K. Sravani, L. Indu Priya
III Prize: Sk.Fareeda, M. Bhavana, M. Haritha.
**Health & Nutrition:**
I Prize: T.Asha, Padma
II Prize P.Rajeswari, P. Annapurna
III Prize: P. Raju, Vishnuvardhan, K. Venu, sattibabu.
**ICT-Tools:** I Prize: T.Modakalyani, Monika Durgabhavani, M. Nagamani.
II Prize: Sk. Vajidha, Jayasree, Deepthi.
III Prize: N.Swathi, M. Pravallika



## A Report on Visit of Delhi SCERT team to DIET Bheemunipatnam

*...T. Moda Kalyani, II year*



The delegation from State Council of Educational Research and Training (SCERT), Delhi is visiting parts of the State to study and evaluate the several schemes introduced by the government as part of educational reforms. As a part of this 28-member delegation from SCERT, Delhi has

visited several schools across North Andhra and came to our Teacher Training Institute DIET BHEEMUNIPATNAM on the FN of 18.02.23 The team has been led by the Principal DIET, Dariyagunj, Delhi Sri. Ram Kishore. Dr. M.V.K.L.N. Prasad, S.A.(English), ZPHS, Pinamadaka has been given



the responsibility to escort them from the Education department of our state. Smt. L. Chandra Kala, the D.E.O., Visakhapatnam and Sri. B.Srinivasa Rao, Addni. Project C0-ordinator, Samagra Siksha are among the officials visited our institution along with the team.



Our principal Sri. U. Manikyam Naidu, Staff members along with the students welcomed them with bouquets. Firstly, they were invited to the principal's chamber. The lecturers of our institution were introduced to them. After that they were taken to seminar hall. Sri.Sk Allauddin (science lecturer) has anchored the program.




The program is started by prayer song sung by $1^{st}$ year student teacher M. Chandrika team, the sate song by Sri L. Sudhakar, Senior faculty and with a welcome dance performance by a $2^{nd}$ year student teacher A. Vijaya Lakshmi.



Then Sri. G.G.S. Nageswara Rao, the English faculty and Sri. Gotteti Ravi has explained the functioning of DIETs of A.P. in general and Govt. D.I.E.T., Bheemunipatnam through a power point presentation. After that the visiting team members have interacted with the student teachers and shared their experience of visits to schools in A.P. a video depicting the functioning of Delhi Government Schools with HAPPYNESS CURRICULUM. The visitors are felicitated by our Principal and other lecturers. They have presented a set of the books used in their schools to our library. Then they were taken to the exhibition of creative art and craft work made by student teachers. They lauded our works. Smt. J. Madhavi (Psychology lecturer) has proposed the vote of thanks. Finally, they were taken to plant plantlets. We all took a group photo as a memory and said send-off to them. They left happily.



I was very much elated by their visit. I gained a good experience and knowledge from them. I felt privileged to be a part of this program. We, the members of DIET Bheemunipatnam family cleaned and created a new look for our institution by renovating everything. We all worked with collaboration. I am very happy and thankful for our principal for making me to participate and giving one of the best memories through this program.





# పాఠశాలల పరిశీలనలు

అల్లూరి సీతారామరాజు జిల్లా నందలి రంపచోడవరం డివిజన్‌లోని పాఠశాలల సందర్శనార్థం జోన్ 1 రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి ఎం. జ్యోతి కుమారి గారితో కలిసి భీమిలి డైట్ అధ్యాపకులు గొట్టేటి రవి, సి.ఏ. సోమయాజులు ఫిబ్రవరి 21,22 తేదీలలో పలు పాఠశాలలో సందర్శించారు. రంపచోడవరం, మారేడుమిల్లి, అడ్డతీగల మండలాలలోని ఆరు ఉన్నత పాఠశాలలో, ఆరు ప్రాథమిక పాఠశాలలు ఒక ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది.



ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్స్, డైరీలు రాసి ఉన్నారు. డైరీ రాసే పద్ధతిని ఉపాధ్యాయులకు అధ్యాపకులు వివరించారు. పలు పాఠశాలలో వర్క్ పుస్తకాలు, నోట్సులు శాస్త్రీయంగా దిద్దడం గురించి ఉపాధ్యాయులకు తెలియజేశారు. పరీక్షల అనంతరం విద్యార్థులకు దిద్దిన



జవాబు పత్రాలు ఇచ్చిన తరువాత నిర్వహించవలసిన ఎర్రర్ కరెక్షన్ కార్యక్రమాన్ని, విద్యార్థులలో పూర్తి మార్కులు సాధించగలననే నమ్మకాన్ని ఏర్పరిచే విధంగా ఉండాలని తెలియజేశారు.



ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన బైజూస్ ట్యాబుల వినియోగం పెరగడానికి గల మెలకువలను, విద్యార్థులకు వివిధ టాస్కులను అందించే విధానాన్ని తెలియజేశారు. ఉపాధ్యాయులు కూడా వారి వారి సబ్జెక్టుల వారీగా బైజూస్ కంటెంట్ను అత్యధికంగా వినియోగించాలని కోరారు. పలు పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించి తెలుసుకున్నారు.



అలాగుననే విశాఖపట్నం చినగదిలి మండలం చంద్రంపాలెం జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల ను మూడు రోజులపాటు ఆరుగురు డైట్ అధ్యాపకులు జోన్ 1 రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి ఎం. జ్యోతి కుమారి గారెతో పాటుగా అన్ని తరగతుల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు తెలుసుకొని, తగు సూచనలను చేసారు. అత్యధిక విద్యార్థులు కలిగిన తరగతులలో అభ్యసనా అభివృద్ధి కార్యక్రమం నిర్వహించుటకు తగు సూచనలు చేసారు.



March 2023 Edition









అల్లూరి సీతారామరాజు జిల్లా (విశాఖపట్నం ఉమ్మడి జిల్లా) లో రంపచోడవరం డివిజన్ లోని మారేడుమిల్లి, అడ్డతీగల, రంపచోడవరం, గంగవరం, చింతూరు, రాజ ఒమ్మంగి మండలాలలోని పాఠశాలలను ఫిబ్రవరి 21,22 తేదీలలో జోన్-1 రీజినల్ జాయింటు డైరెక్టరు శ్రీమతి జ్యోతి కుమారి తో కలసి సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించిన భీమునిపట్నం డైట్ అధ్యాపకులు శ్రీ రవి గొట్టేటి, శ్రీ సి.ఏ. సోమయాజులు.

# భీమిలి డైట్
## సమాచార స్రవంతి

పత్రిక పై మీ అభిప్రాయాలు పంపవలసిన చిరునామా:

ప్రిన్సిపాల్,
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ,
భీమునిపట్నం,
విశాఖపట్నం జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 531163

PRIVATE CIRCULATION ONLY